## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :109 శనివారం, నవంబరు 16, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## 19న వరంగల్‌కు సీఎం రేవంత్

### ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో బహిరంగసభ
### పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం
### ఏడాది పాలనపై 'ప్రజాపాలన విజయోత్సవాలు'

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 19న వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. స్వయం సహాయ బృందాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలతో సమావేశమై ఆ గ్రూపులకు సంబంధించిన ఆస్తుల పంపిణీ చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించేందుకు సచివాలయంలో శుక్రవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వరంగల్ పర్యటన రూట్ మ్యాప్, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. సభకు వచ్చే మహిళలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను కోరారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల చిత్రాలను సభ వద్ద ప్రదర్శించాలని సూచించారు. సీఎం సభ, ఇతర కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని కోరారు.


### నేడు, రేపు మహారాష్ట్రలో సీఎం ఎన్నికల ప్రచారం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శని, ఆదివారాల్లో మహారాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయల్దేరి ఉదయం 10 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటారు. అక్కడ నుంచి చంద్రాపూర్‌లో స్థానిక నేతలతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో

(మిగతా 2వ పేజీలో)

## అమరావతికి సహకరించండి

### అమరావతి నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించండి!
### గోదావరి-పెన్నా అనుసంధానానికి సహకరించండి
### విదేశీ పెట్టుబడులు ఏపీకి వచ్చేలా చూడండి
### రాష్ట్ర జీఎస్టీలో సర్‌చార్జీని ఒక శాతం పెంచండి
### కేంద్ర మంత్రులకు చంద్రబాబు వినతులు
### నిర్మలా సీతారామన్, జైశంకర్‌లతో సీఎం భేటీ



న్యూఢిల్లీ, నవంబరు 15 : నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. అదేవిధంగా గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి కూడా సహకరించాలని విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు జరిపిన చర్చల వివరాలను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాకు వెల్లడించారు.

### పునర్నిర్మాణానికి సహకరించండి

ఇటీవల సంభవించిన వరదల్లో విజయవాడ సహా పలు ప్రాంతాలకు భారీ ఎత్తున జరిగిననష్టాన్ని పూరించేందుకు, దెబ్బతిన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర జీఎస్టీపై ఒక శాతం సర్‌చార్జీని పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. విపత్తుల నుంచి బయటపడేందుకు జీఎస్టీలో ఉన్న నిబంధనల మేరకు ఈ సర్‌చార్జీని పెంచితే వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో పునర్నిర్మాణం సాధ్యమవుతుందని

(మిగతా 2వ పేజీలో)

## శిల్పకళావేదికలో 21 నుంచి లోక్‌మంథన్



దక్షిణ భారతదేశంలో తొలిసారి నిర్వహణ
హాజరుకానున్న రాష్ట్రపతి, కేంద్రమంత్రులు
దేశ విదేశాల నుంచి వెయ్యిమందికి పైగా కళాకారులు: కిషన్‌రెడ్డి

## లెండి ప్రాజెక్టు నిర్మాణ అడ్డంకులను తొలగిస్తాం


త్వరలోనే ప్రాజెక్టు నిర్మాణం చేపడతాం
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉత్తమ్ ప్రకటన



## మోదీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం



దేవ్‌గఢ్, నవంబరు 15: ఎన్నికల తుది దశ ప్రచారం నిమిత్తం శుక్రవారం ఈ రాష్ట్రానికి వచ్చిన ప్రధాన మంత్రికి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఝూర?ండ్‌లోని దేవ్‌గఢ్‌లో ప్రచారం ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీకి పయనమయ్యారు. అయితే, 80 కిలో మీటర్లు వెళ్లిన తర్వాత ఆయన ప్రయాణిస్తున్న విమానం సాంకేతిక లోపం కారణంగా వెనుదిరిగి వచ్చింది. దీంతో మరో విమానంలో ప్రధాని ఢిల్లీకి వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంది. దీంతో హుటాహుటిన అధికారులు ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని సిద్ధం చేశారు.



## మహా వికాస్ అఘాడీ సర్కారు కూల్చివేతలో అదానీ హస్తం

ధారావిని సొంతం చేసుకునేందుకే:రాహుల్

# రేవంత్ ఓ రాబందు

### సీఎం నిర్ణయాలతో ప్రజలు రోదిస్తున్నారు.. కొడంగల్‌కు చక్రవర్తిలా తిరుపతిరెడ్డి
### కలెక్టర్లు, అధికారులు మోకరిల్లుతున్నారు.. 'లగచర్ల'లో కాంగ్రెస్ వాళ్లు కూడా ఉన్నారు
### గ్రామంలో లేనివారినీ జైలుకు పంపారు.. న్యాయపోరాటం చేసి వారికి బెయిలిప్పిస్తాం
### కొడంగల్‌లో మర్లబడ్డట్టే తెలంగాణ అంతా..ప్రభుత్వానికి పేదోళ్ల ఉసురు: కేటీఆర్



సంగారెడ్డి/పటాన్‌చెరు, నవంబరు 15 : సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజల పాలిట రాబందులా మారారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం నిర్ణయాలతో ప్రజలు రోదిస్తున్నారని, ఆక్రోశిస్తున్నారని తెలిపారు. ఇటీవల వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై, అధికారులపై దాడి చేసిన ఘటనలో అరెస్టయి సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల గ్రామస్థులను శుక్రవారం పలువురు బీఆర్‌ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒకప్పుడు ఫార్మాసిటీ అంటేనే కాలుష్యం అని మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడేమో ఫార్మా విలేజ్‌ల పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపించారు. రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల విలువ చేసే భూములను రూ.10 లక్షలకే అడిగితే రైతులకు ఆవేశం రాదా? అని ప్రశ్నించారు. జీవనాధారమైన భూమలను గుంజుకుంటుంటే నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని మండిపడ్డారు. లగచర్ల నిరసనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా ఉన్నారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గానికి ఎనుముల తిరుపతిరెడ్డి చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని

(మిగతా 2వ పేజీలో)



## ఏపీ అభివృద్ధికి ఐఐటీ-ఎం బాసట

మంత్రి లోకేశ్ సమక్షంలో 8 ఒప్పందాలు
అమరావతికి సాంకేతిక సహకారం
విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ
పారిశ్రామిక అవసరాల మేరకు టీచింగ్
ఇంటర్నెట్ గేట్‌వేగా విశాఖ అభివృద్ధి
వివిధ శాఖలతో కలిసి ముందుకు

# అమరావతికి సహకరించండి

ఆయన చెప్పారు. అదేవిధంగా పోలవరం నుంచి గోదావరి నదీ జలాలను పెన్నాకు అనుసంధానం చేసేందుకు సహకరించాలని కోరారు. మధ్యప్రదేశ్‌లో కెన్-బెట్వా మాదిరి గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి తోడ్పడితే ఏపీలో కూడా కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. అదేవిధంగా వెనుకబడిన జిల్లాలైన ప్రకాశం, రాయలసీమ ప్రాంతాలకు తాగు నీరు అందుతుందని చెప్పారు. రూ.60 వేల కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు కేంద్రం సహకరిస్తే త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను త్వరలోనే రూపొందిస్తామని చంద్రబాబు చెప్పారు.

**అమరావతికి సింగపూర్ తోడ్పాటు**

అమరావతి నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి నిర్మాణ పనులకు తోడ్పడేందుకు గతంలో ముందుకు వచ్చిన సింగపూర్ మళ్లీ ఈ పనుల్లో తోడ్పాటును అందించేలా కేంద్రం సహకరించాలని విన్నవించారు. అలాగే, అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో వేలాది మంది తెలుగు విద్యార్థులు విద్య, ఉద్యోగాల పరంగా ఎదుర్కొనే సమస్యలు, ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాల గురించి చర్చించారు. ఇక, అమెరికాతో పాటు వివిధ దేశాల నుంచి ఏపీకి పెట్టుబడులు తరలి వచ్చేలా సహకరించాలని కోరారు. జైశంకర్ మాట్లాడుతూ.. కేంద్రం...ఏపీకి అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక దేశాలు సిద్ధంగా ఉన్నాయని, చంద్రబాబు నాయకత్వం పట్ల అనేకమందికి విశ్వాసం ఉందని చెప్పారు. నేడు ముంబైకి బాబు: 'హిందుస్థాన్ టైమ్స్' ప్రారంభించి వందేళ్లయిన సందర్భంగా శనివారం జరిగే వేడుకలలో చంద్రబాబు పాల్గొననున్నారు. అనంతరం ఆయన మహారాష్ట్ర రాజధాని ముంబైకి వెళ్లనున్నారు. ఈ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే అభ్యర్థుల తరపున ఆయన శనివారం, ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.



**చంద్రబాబును కలవడం సంతోషంగా ఉంది: జైశంకర్**

ఏపీ సీఎం చంద్రబాబుతో భేటీ కావడంపై విదేశాంగ మంత్రి జైశంకర్ సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో భేటీ అనంతరం ఎక్స్ వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ నూతన అభివృద్ధి లక్ష్యాలు, ఆకాంక్షలను చేరుకోవడానికి విదేశాంగ శాఖ తరపున నిరంతరం సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చినట్లు జై శంకర్ పేర్కొన్నారు.

# రేవంత్ ఓ రాబందు

కేటీఆర్ దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి సోదరుడు కావడమే ఆయన అర్హత అయిందని, కలెక్టర్లు, అధికారులు, పోలీసులు ఆయనకు మోకరిల్లుతున్నారని ధ్వజమెత్తారు. తిరుపతిరెడ్డి ఆదేశించిన వారందరినీ జైలుకు పంపించారని తెలిపారు. ఘటన జరిగిన రోజు ఆ గ్రామంలో లేనివారిని కూడా జైలుకు పంపించారని, వికారాబాద్ ఎస్పీ, కొడంగల్ సీఐ, ఎస్ఐలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పోలీసులు చిత్రహింసలు పెట్టారు..**

లగచర్ల వాసులను పోలీసులు తీవ్రవాదుల్లా పట్టుకొచ్చి చితకబాదారని, కాళ్లు, చేతులు కమిలిపోయేలా థర్డ్ డిగ్రీ ప్రయోగించారని కేటీఆర్ తెలిపారు. పైగా.. కొట్టినట్లు చెబితే ఇంటి దగ్గర ఉన్నవాళ్లను చిత్రహింసలు పెడతామని హెచ్చరించడం హేయమైన చర్య అని అన్నారు. న్యాయపోరాటం చేసి బాధితులందరికీ బెయిలు ఇప్పిస్తామని చెప్పారు. ఈ రోజు కొడంగల్ మర్లబడ్డట్టే రేపు తెలంగాణ రాష్ట్రమంతా తిరగబడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వానికి పేదోళ్ల కన్నీటి ఉసురు తప్పక తాకుతుందని, అక్రమ కేసులు, నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరని హెచ్చరించారు. "ఈ భూమి మీద ఎవరూ శాశ్వతంగా ఉండరు. నువ్వు చక్రవర్తివి.. నియంతవు కావు. నీ పదవి ఐదేళ్లు ఉంటుందని కూడా గ్యారంటీ లేదు. ఢిల్లీ కాంగ్రెస్ అనుకుంటే ఏడాది కూడా ఉండవు" అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తున్న అన్ని చోట్లా రైతులకు, ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాసగౌడ్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, అనిల్‌జాదవ్, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**లగచర్లలో కాంగ్రెస్ కార్యకర్తలే తిరుగుబాటు చేశారు : బీఆర్ఎస్**

ప్రభుత్వమే లగచర్ల రైతులను రెచ్చగొట్టి ఆందోళనకు దిగేలా చేసిందని బీఆర్ఎస్ నేతలు కేపీ వివేకానంద, ఎర్రోళ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆరోపించారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం తన అల్లుడి కోసం కొడంగల్‌లో రైతుల భూములు లాక్కుంటున్నారని, లగచర్లలో తిరుగుబాటు చేసింది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేనన్నారు. పార్టీలకు అతీతంగా భూములు ఇవ్వమని ప్రజలు అధికారులను ఎదిరిస్తే.. కుట్రపూరితంగా రేవంత్‌రెడ్డి ఆ అంశాన్ని బీఆర్ఎస్ వైపు మళ్లించారని తెలిపారు. లగచర్లలో 144 సెక్షన్ విధించి రేవంత్‌రెడ్డి, ఆయన అన్న తిరుపతిరెడ్డి కలిసి రజాకార్ పాలన సాగిస్తున్నారని, అయితే అక్కడి గిరిజనుల పక్షాన బీఆర్ఎస్ ఉంటుందన్నారు. రేవంత్‌రెడ్డి... కేటీఆర్, హరీశ్‌రావులపై బురద చల్లుతూ కేసీఆర్ నాయకత్వాన్ని బలహీనపర్చాలని కుట్ర చేస్తున్నారన్నారు. లగచర్లలో గిరిజన రైతులను అరెస్టు చేస్తే బండి సంజయ్ ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ కలిసి కేటీఆర్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

**గురుకులాల నిర్వహణను గాలికొదిలేశారు: కేటీఆర్**

కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల నిర్వహణను గాలికి వదిలేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గడచిన 11 నెలల్లో వివిధ కారణాలతో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని తెలిపారు. నాణ్యత లేకపోతే జైలుకే అంటూ వేదికలెక్కి కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని, కానీ.. ప్రభుత్వం పట్టించుకుంటే విద్యార్థులు రోడ్డెక్కి ధర్నాలు ఎందుకు చేస్తారని శుక్రవారం 'ఎక్స్' వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. ఆహార బిల్లులు, గురుకుల భవనాల అద్దె చెల్లించకపోవడంతో వాటికి తాళాలు వేస్తే 9నెలల బకాయిల్లో 3నెలల బిల్లులు చెల్లించారని గుర్తు చేశారు. మరోవైపు పత్తి, వరిధాన్యం కొనాలని ఆందోళన చేసినా ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో రైతన్నలు నష్టపోతున్నారని తెలిపారు. "11 నెలల పాలనలో సంక్షేమం మాయమైంది. అభివృద్ధి దూరమయింది. కాంగ్రెస్ తెచ్చిన మార్పు చూసి తెలంగాణ నివ్వెరపోతోంది. సరైన కాలం రాగానే కాటేసితీరాలని ఎదురు చూస్తోంది" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఏపీ అభివృద్ధికి ఐఐటీ-ఎం బాసట

**మంత్రి లోకేశ్ సమక్షంలో 8 ఒప్పందాలు**
**అమరావతికి సాంకేతిక సహకారం**
**విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ**
**పారిశ్రామిక అవసరాల మేరకు టీచింగ్**
**ఇంటర్నెట్ గేట్‌వేగా విశాఖ అభివృద్ధి**
**వివిధ శాఖలతో కలిసి ముందుకు**



అమరావతి, నవంబరు 15 : ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి మద్రాస్ ఐఐటీ బాసటగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలకు చేదోడుగా నిలవడానికి ముందుకొచ్చింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలతో ఎనిమిది ఒప్పందాలు చేసుకుంది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబును అసెంబ్లీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మద్రాస్ ఐఐటీ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ తదితరుల సమక్షంలో ఒప్పందాలు జరిగాయి. వీటిల్లో ప్రధానంగా అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి సాంకేతిక సలహాలు అందించడం, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో నాణ్యత పెంచే కార్యక్రమాలు చేపట్టడం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, విశాఖను ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేయడం తదితర ఒప్పందాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయడానికి తాము ఉత్సాహంగా ఉన్నామని మద్రాస్ ఐఐటీ బృందం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, ఎం.రామప్రసాదరెడ్డి, బీసీ జనార్దనరెడ్డి, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కృతికా శుక్లా, విజయరామరాజు, యువరాజ్, కన్నబాబు, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, సీఈవో ఎంజె శంకరనారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

## 19న వరంగల్‌కు సీఎం రేవంత్

పాల్గొంటారు. అనంతరం వరుసగా రాజురా, డిగ్రాస్, వార్ధానియోజకవర్గాల్లో ప్రచార సభలు, రోడ్ షోలలో పాల్గొని రాత్రికి తిరిగి నాగ్‌పూర్‌చేరుకుంటారు. రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నయగావ్, భోకర్, షోలాపూర్‌నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అదే రోజు తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

## లెండి ప్రాజెక్టు నిర్మాణ అడ్డంకులను తొలగిస్తాం

**త్వరలోనే ప్రాజెక్టు నిర్మాణం చేపడతాం**


**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉత్తమ్ ప్రకటన**

హైదరాబాద్, నవంబరు 15 : మహారాష్ట్ర ఎన్నికల తర్వాత లెండి ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకుపోతామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ, మహారాష్ట్ర అంతర్రాష్ట్ర ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను తొలగిస్తామని తెలిపారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో కలిసి మరాఠ్వాడా ప్రాంతంలోని ముఖేద్ నియోకవర్గంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అక్కడి ప్రజలకు ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లెండి ప్రాజెక్టుతో ఇరు రాష్ట్రాల ప్రజలకూ ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలనే మలుపు తిప్పనున్నాయని, ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ 200పై చిలుకు స్థానాల్లో గెలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహా వికాస్ అఘాడీ సర్కారు కూల్చివేతలో అదానీ హస్తం

**ధారావిని సొంతం చేసుకునేందుకే: రాహుల్**

నాందేడ్, నవంబరు 15: మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ హస్తం ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. 2019లో అవిభాజ్య ఎన్సీపీ, బీజేపీ మధ్య జరిగిన సమావేశంలో అదానీ పాల్గొన్నట్లుగా ఇటీవల అజిత్ పవార్ వెల్లడించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజకీయ పార్టీల పొత్తు సమావేశంలో ఓ పారిశ్రామికవేత్తకు పనేంటని ప్రశ్నించారు. ధారావి ప్రాంతంపై అదానీ ఆనాడే కన్నేశారని, దానిని సొంతం చేసుకోవడానికి రాజకీయంగా పావులు కదిపారని అన్నారు. ఇందులో మోదీ పాత్ర కూడా ఉందని రాహుల్ ఆరోపించారు.



## రిజిస్ట్రేషన్‌కు రూ.2లక్షలు లంచం డిమాండ్ చేశారంటూ పిటిషన్

**రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై విచారణకు హైకోర్టు ఆదేశాలు**

**ఆఫీసుల్లో ఫిర్యాదుల పెట్టెలు పెట్టాలని ఆదేశం**

హైదరాబాద్, నవంబరు 15: తమ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ చేయడానికి రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేస్తున్నారని కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌కు చెందిన పి.రమ్యశ్రీ, కొండాపూర్ రాజరాజేశ్వర నగర్‌కు చెందిన వల్లూరి వెంకటరమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1(మూసాపేట్) కార్యాలయంలో సిబ్బంది లక్ష్మణ్‌రెడ్డి, సాయి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ డాక్యుమెంట్ రైటర్ రూ.2 లక్షల లంచం డిమాండ్ చేశారని పిటిషనర్లు పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర్‌నగర్‌లోని 300 చదరపు గజాల ప్లాట్‌కు సంబంధించిన సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ చేయడంలేదని తెలిపారు. ఈ పిటిషన్ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఎదుట విచారణకు రాగా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌ను ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరైన రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1 వివరణ ఇస్తూ.. పిటిషనర్లు అసలు డాక్యుమెంట్ సమర్పించలేదని.. పిటిషనర్లు ఆరోపిస్తున్న తేదీన తాను సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు పిటిషనర్లు ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం..'రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలి. ఫిర్యాదులపై అధికారులు విచారణకు ఆదేశించి.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ కమిషనర్ అండ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ తనిఖీలు నిర్వహించి తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇన్‌స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ల వ్యవస్థను సరిచేస్తారని, తమ మార్గదర్శకాలను అమలుచేస్తారని భావిస్తున్నాం. ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై విచారణ చేపట్టాలి. పిటిషనర్‌ల సేల్‌డీడ్ డాక్యుమెంట్లను వారం రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. తదుపరి విచారణ నాటికి రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1, సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై విచారణ నివేదికను సీల్డ్ కవర్‌లో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సమర్పించాలి' అని పేర్కొంది.



## దీపావళి వేడుకలో మద్యం, మాంసాహారం

**బ్రిటీష్ హిందువులకు యూకే ప్రధాని ఆఫీసు క్షమాపణ**

న్యూఢిల్లీ, నవంబరు 15: దీపావళి సందర్భంగా యూకే ప్రభుత్వం అక్టోబరు 29న నిర్వహించిన వేడుకలో అతిథులకు మద్యం, మాంసాహారం అందించడంపై విమర్శలు వెల్లువెత్తడంపై ఆ దేశ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ స్పందించారు. జరిగిన పొరపాటును తెలుసుకున్నామని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని బ్రిటీష్ హిందువులకు క్షమాపణలు చెప్పారు. ఇందుకు సంబంధించి యూకే ప్రధాని కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీపావళి వేడుకలో మద్యం, మాంసాహారం అందించడంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని బ్రిటీష్ ఇండియన్, కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ శివానీ రాజ గురువారమే ప్రధానికి లేఖ రాశారు. నిర్వాహకులకు హిందూ సంప్రదాయాలపై కనీస అవగాహన లేకపోవడం శోచనీయమని ఆమె పేర్కొన్నారు.

# అధికార్లపై దాడి చేస్తే ఊరుకోం

**కొడంగల్‌లో పరిశ్రమ ఇష్టం లేకపోతే ఎక్కడైనా నిరసనలు తెలపొచ్చు: పొన్నం**

**సిరిసిల్ల నేత కార్మికులకు త్వరలో మహిళా సంఘాల చీరల ఆర్డర్లు**

**20న సిరిసిల్ల జిల్లాలో సీఎం పర్యటన.. మంత్రి పొన్నం ప్రభాకర్**

సిరిసిల్ల, నవంబరు 15 : అధికారులపై దాడులు చేస్తే ఎంతమాత్రం సహించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. "ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలిస్తున్నాం. రాజకీయ పార్టీ ఏదైనా సరే విమర్శలను, ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు అనుమతిస్తున్నాం. దాన్ని అవకాశంగా తీసుకొని అధికారులపై దాడులు చేస్తే ఊరుకోబోం" అని వ్యాఖ్యానించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి పొన్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్‌లో పరిశ్రమ పెట్టడం ఇష్టం లేకపోతే ఎక్కడైనా నిరసన తెలపవచ్చని, ఇందిరా పార్కు వద్ద ధర్నా, ర్యాలీ, దీక్షలు చేయవచ్చని అన్నారు. అధికారులపై దాడులు చేస్తే మాత్రం చట్టప్రకారంగా చర్యలు తప్పవని హెచ్చ రించారు. మల్లన్నసాగర్, మిడ్ మానేరు బాధితులను గతంలో ఎన్ని ఇబ్బందులు పెట్టారో తనకు తెలుసని చెప్పారు. కొడంగల్‌లో కలెక్టర్‌పై దాడి విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కలెక్టర్‌పై దాడి చేసినవారిని అరెస్టు చేయకుండా ఏం చేయాలో ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచించాలన్నారు. అనంతరం.. సీఎం రేవంత్ ఈ నెల 20న రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సిరిసిల్లలో నేత కార్మికుల కోసం మనోధైర్య ర్యాలీ నిర్వహిస్తామని పొన్నం తెలిపారు. నేతన్నల సమస్యలు తెలుసుకోవడానికి ప్రభుత్వం తరపున సిరిసిల్లలో ఒకరోజు గ్రీవెన్స్ సెల్(ఫిర్యాదుల స్వీకరణ) నిర్వహిస్తామన్నారు. నేత కార్మికులు



ఆత్మహత్యలు చేసుకోవద్దని, పలు పథకాలను అందుబాటులోకి తెచ్చి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. సీఎం 20న జిల్లాకు రానున్న నేపథ్యంలో అనేక కార్యక్రమాలు ముందుకు వస్తాయని భరోసా ఇచ్చారు. బతుకమ్మ చీరల స్థానంలో మహి ళా సంఘాలకు అందించే చీరల ఆర్డర్లు త్వరలోనే ఇస్తామన్నారు.

# ఏలూరు జనసేన పార్టీలోకి 300 పైగా చేరిక

జనసంద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ నవంబర్ 16



ఏలూరు జనసేన పార్టీలోకి వైసీపీ కీ చెందిన 44 వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు, మాజీ కౌన్సిలర్లు అద్దెపల్లి నారాయణరావు, అద్దెపల్లి కృష్ణ కుమారి తో పాటు 300 మంది నాయకులు, కార్యకర్తలు, యువతి యువకుల చేరికలు రెడ్డి అప్పల నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మిఏలూరు నియోజకవర్గం లో రోజురోజుకూ చేరికలు జరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో వైసీపీకి చెందిన 44 వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు, మాజీ కౌన్సిలర్లు అద్దెపల్లి నారాయణరావు, అద్దెపల్లి కృష్ణ కుమారి,జయదీప్ లతో పాటు 300 కు పైగా వారి అనుచరులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ లు పలువురు జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) రాష్ట్ర కార్యదర్శి దెందులూరు సమన్వయకర్త శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి హాజరై రెడ్డి అప్పల నాయుడు సమక్షంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. తొలుత భారీగా తీన్ మార్ డప్పులతో బాణాసంచా లు కాలుస్తూ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ కోట్లలో వచ్చే ఆదాయాన్ని వదులుకుని, సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. అటువంటి ఉన్నత ఆశయాలు కలిగిన వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని, తనతో పాటు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ముందుకు తీసుకువెళ్లేందుకు జనసేన పార్టీలో చేరిన కార్పోరేటర్లు ఇతర నాయకులు అందరికీ స్వాగతం పలుకుతున్నామని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో నే పవన్ కళ్యాణ్ గారు గేమ్ చేంజర్ గా నిలిచారని, ప్రకృతి బాగుంటే ప్రాణ కోటి బాగుంటుందని, పల్లెలు పచ్చగా ఉంటేనే దేశం బాగుంటుందన్న ఆలోచన చేసిన పవన్ కళ్యాణ్ మద్దతుగా జిల్లాలోని జనసేన పార్టీ ని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు పార్టీకి ఎన్నో రకాలుగా సేవలు అందించారని ఆ శ్రమకు ఫలితమే ఈరోజు ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు విజయవాడ జోన్ చైర్మన్ గా నియమితులైయారు.. ముందుగా వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలనలో భాగస్వాములు అయ్యేందుకు ముందుకు వచ్చిన వారికి జనసేనలో ఎప్పుడూ స్థానం ఉంటుందన్నారు.. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళా శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్ వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు,జనసైనికులు, పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం-భక్తుల రద్దీతో శివాలయాలు, కోనసాగుతున్న అన్నదానాలు.

జన సముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 15.



పట్టణంలో వైభవంగా పలు శివాలయాలలో కార్తీకమాస సోమవారాన్ని పురస్కరించుకోని ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. కార్తీకమాసం సోమవారంనాడు కావటంతో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. పరుశురాముడు ప్రతిష్ఠ గావించిన శ్రీ గంగా పర్వతవర్ధనీ సమేత శ్రీ చింతల రామలింగేశ్వరస్వామి(శ్రీరామప్ప) దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం, గోపూజ, సహస్ర దీపోత్సవం, అమ్మవార్ల వద్ద కుంకుమ పూజ కార్యక్రమాలు చేపట్టారు. పూజ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరైనారు. అనంతరం కమిటీ వారు భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నగరేశ్వరస్వామి, ఇష్టకామేశ్వరస్వామి, శ్రీవాసవీ కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శ్రీ అన్నపూర్ణమ్మ దేవాలయంలో, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండి స్వామి వార్లను దర్శించి అభిషేక కార్యక్రమాలు జరుపుకున్నారు. ఆయా దేవాలయాలలో పూజ కార్యక్రమాలను అర్చకులు బత్తినపాటి నారాయణమూర్తి, భువనగిరి తులసి రామ్, దీక్షితులు, బత్తినపాటి భరణి, వంశీ, బత్తినపాటి దత్తు తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు. నడక కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కోదండరామాలయంలో అన్నదాన కార్యక్రమం కోనసాగుతుంది. శ్రీ రామప్పదేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమాలను కమిటీ సభ్యులు కంభంపాటి యల్లమంద, పోలిశెట్టి చంద్రశేఖరరావు, షరాబు వెంకటరత్నం, పోలిశెట్టి లక్ష్మీనారాయణ, తుమ్మేపల్లి పెదఅంకారావు, తుమ్మేపల్లి అరవింద్, తుమ్మేపల్లి అందేశ్వరరావు, తుమ్మేపల్లి సాంబశివరావు, కంభంపాటి సాంబశివరావు, కొత్తమాసు రవికుమార్, మాధవరావు, గురుప్రసాదు, పందిరి సాంబశివరావు, కొత్తమాసు వెంకట బ్రహ్మరావులు పర్యవేక్షణ జరపగా, మహిళలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

# మద్దిరేవుల నెహ్రూ నగర్ లో మూడు దపాలు మెడికల్ క్యాంపు నిర్వహించిన వైద్య సిబ్బంది

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 15



లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రు నగర్ నందు జ్వరాలు ఎక్కువగా ఉండటం వలన నవంబర్ నెలలోనే మూడుసార్లు మెడికల్ క్యాంపు వైద్య సిబ్బంది నిర్వహించి నారు ఊరిలో ఎక్కువమందికి 20 రోజుల నుండి జ్వరాల బారిన పడి హాస్పిటల్స్ కు, వెళుతున్నందువలన ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ కళావతి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం వలన దేవలంపల్లి పి హెచ్ సి డాక్టర్ల బృందం ఊర్లో ఉన్నటువంటి జ్వర పీడితులను పరీక్ష చేసి మందులు ఇవ్వడంమే కాక ప్రతి ఇంటి ఆవరణంలో, చుట్టూ పరిసర ప్రాంతాల్లో సైప్నొథిన్ దోమల నివారణ మందులు పిచికారి చేశారు వైద్యుల బృందం ఊరి ప్రజలను సమావేశపరిచి ఈ ఊరిలో జ్వరం వచ్చినటువంటి వాళ్ళలో 95% టైఫాయిడ్ తో బాధపడుతున్నారని ఈ జ్వరం దోమల వలన కాకుండా నీటి కలుషితం వలన వస్తుందని మీ ఊరిలో ఉన్న చేతి పంపు నీటిలో ఎక్కువ శాతం ఫ్లోరైడ్ ఉందని ఆ నీటిని మీరు తాగకూడదు అని తెలియజేశారు మేము ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ప్రజలకు వారు చెప్పారు జ్వరంతో బాధపడుతున్నటువంటి ప్రతి ఒక్కరికి మోకాలు మోచేతుల కీళ్ల వద్ద మరియు పాదాలు వాపు వచ్చేసి నడవడానికి కూడా కష్టపడుతున్నారు జ్వరం వదిలేసి పది రోజులు అవుతున్న వారిలో కూడా ఈ లక్షణాలు కనిపిస్తున్నాయి ప్రభుత్వ అధికారులు, నాయకులు స్పందించి శుద్ధి చేసే యంత్రాలను అమర్చి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించాలని ఊరి ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, సుమలత, దీప్తి, మనీ, దేవదానం, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, కళావతి తదితర వైద్య సిబ్బందితోపాటు ఊరి ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన చిరుమామిళ్ళ



జనసముద్రంన్యూస్, నవంబర్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల.

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆ పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చిరుమామిళ్ల మధుబాబు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజల అందరికీ కార్తీక పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మా ఊరు రోడ్డు బాగు చేయించండి సారూ... వేడుకొంటున్న రచ్చమల్లపాడు, శ్రీరాంపురం తండా గ్రామాల ప్రజలు

జనసముద్రంన్యూస్, నవంబర్ 15, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం.

మాచర్ల పట్టణానికి 10కి.మీ.ల దూరం లో ఉన్న మా ఊరికి వెళ్ళే రోడ్డును బాగుచేయాలని వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురంతండా, రచ్చమల్లపాడు గ్రామాల ప్రజలు ఆర్అండ్ బి వారిని వేడుకొంటున్నారు. మండాది మెయిన్ రోడ్ నుండి రచ్చమల్లపాడు గ్రామం వరకు ఉన్న సుమారు 3కి.మీ.ల రోడ్డు గుంతలు మయంగా మారి ప్రయాణం చేయాలంటే నరకయాతన పడాల్సిన పరిస్థితి. రోడ్డు పై రాళ్ళు లేచి ద్విచక్ర వాహనదారులు వెళ్ళాలంటే ఇబ్బంది పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి యాక్సిడెంట్స్ అయ్యి పలువురికి గాయాలయిన సందర్భాలు ఉన్నాయి. రోడ్డు బాగులేక పోవటం తో మాచర్ల ఆర్టీసీ డిపో వారు గతంలో ప్రతిరోజూ 6ట్రిప్పులు తిరిగే బస్ నీ కేవలం స్కూల్ పిల్లల కోసం ఉదయం ఒక ట్రిప్ సాయంత్రం ఒక ట్రిప్ మాత్రమే తిప్పుతున్నారు. దీంతో వివిధ పనుల నిమిత్తం మాచర్ల కి వెళ్ళాలంటే గత్యంతరం లేక అధిక చార్జీలు చెల్లించి ఆటోల్లో వెళ్ళాల్సి వస్తుంది. కావున సంబంధిత ఆర్అండ్ బి అధికారులు చొరవ తీసుకొని రోడ్డు బాగు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




## నూతన టైలరింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభం సందర్భంగా పౌర్ణమి అన్న సమర్పణం

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 15

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై- హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్క వారి పల్లి క్రాస్ రోడ్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ ప్రక్కన నూతన మహిళా టైలరింగ్ శిక్షణ కేంద్రం మరియు ఫోటో స్టూడియో మరియు ఇంటర్నెట్ సౌకర్యం మరియు జిరాక్స్ మరియు లామినేషన్ మరియు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల టికెట్ బుకింగ్, ప్రవేట్ ట్రావెల్స్ ఇన్నోవా కార్లు బాడుగ కార్లు చిన్న కార్లు పెద్ద కార్లు బుకింగ్ మండల వ్యాప్తంగా ప్రజల సౌకర్యార్థం ఎన్నో రకాల సేవలను ప్రజలకు అందుబాటులో దూర ప్రాంతాలలో ఉన్న సేవలు దగ్గరగా అందుబాటులో అనుకూలమైన ప్రదేశంలో తక్కువ ఖర్చుతో ఎన్నో రకాల సేవలను అందిస్తున్న ఉత్తమ జీవనజ్యోతి ఆనంద నిలయం నిత్యం ప్రజాసేవలో ఉంటున్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకమైన అన్న సమర్పణ జరిపించారు ఎంతో మంది ప్రజలు ఆనందోత్సాహముతో అన్న సమర్పణను స్వీకరించారు అన్న సమర్పణను స్వీకరించిన ప్రజలు మహిళా టైలరింగ్ శిక్షణ కేంద్రం మరియు ఎన్నో రకాల సేవలు ప్రారంభిస్తున్న జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం దినదినాభివృద్ధి చెందాలని ప్రత్యేకంగా దీవెనలు అందించారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్తి నాగిరెడ్డి శ్రీమతి మంగాయమ్మ దంపతులు చే స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:15తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 20వరోజు మాలధారణ చేసిన స్వాములు కి సత్తి నాగిరెడ్డి శ్రీమతి మంగాయమ్మ దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరియు సత్తి నాగిరెడ్డి శ్రీమతి మంగాయమ్మ దంపతులువారి కుమారుడు శ్రీనివాసరెడ్డి(కేబుల్ శ్రీను)శ్రీమతి పుష్పావతి దంపతులు రెండవ కుమారుడు సాంబాశివారెడ్డి శ్రీమతి సత్యశ్రీ దంపతులు వారి మనవళ్లు జానికి రామారెడ్డి, విజయ దుర్గ,నాగశ్రీ, అయ్యప్ప సతీష్ రెడ్డి శ్రీమతి మౌనిక దంపతులు వారి బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.....




## ఏపీలో ఈ నెల 25 నుంచి సేవలు నిలిపివేస్తాం: 108 సిబ్బంది

జనసముద్రంన్యూస్, నవంబర్ 15. ఏపీలో 108 వాహనాల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఈ నెల 25 నుంచి సేవలు నిలిపి వేస్తామని 108 ఒప్పంద ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్ తిరుపతి ప్రెస్ క్లబ్ లో తెలిపారు. మేము పడుతున్న సమస్యల పై ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి పలుమార్లువిన్నవించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 108 సంఘ నేతలు మహేష్, మునిరాజ, రాజేష్, సునీల్, కేశవులు,సుధాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన గంధం మల్లయ్య



జన సముద్రం న్యూస్, నవంబర్ 15 ,వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భోళా శంకరుడైన ఆ పరమశివుడు ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ వెల్దుర్తి మండల ప్రజలకు, మాచర్ల నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, జనసేన పార్టీ వీర మహిళలకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీనియర్ సిటిజన్స్ కు గొప్ప శుభవార్త ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లో 25% రాయితీ

జనసముద్రంన్యూస్, నవంబర్ 15.

60 ఏళ్లు పూర్తిచేసుకున్న పెద్దవారికి ఏపీఎస్ ఆర్టీసీ నడిపే అన్ని రకాల బస్సుల్లో ప్రయాణానికి 25% రాయితీ ఇవ్వబడుతుందని ఏపీ ప్రభుత్వం తెలిపింది.వయసు నిర్ధారణ కోసం ఆధార్ కార్డు, సీనియర్ సిటిజన్ ఐడి కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్పోర్ట్, పాన్ కార్డు లేదా రేషన్ కార్డు ఫిజికల్ లేదా డిజిటల్ రూపంలో స్వీకరించబడతాయి.





## కాసాని వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న మాచర్ల ముదిరాజ్ సంఘ నాయకులు

జనసముద్రంన్యూస్, నవంబర్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల. హైదరాబాద్ లో జరిగిన జాతి రత్నం, జాతీయ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుమారుడు సాయి రాజేంద్రప్రసాద్ వివాహ వేడుకల్లో మాచర్ల ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 15. కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం స్థానిక వడ్డెర వీధిలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు భరత్ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యనారాయణ స్వామి విశిష్టతను భక్తులకు వివరించారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికిచేరుకున్నారు. ఆలయంలో ప్రమిదలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పుతోళ్ల గోవిందరాజులు, కమిటీ సభ్యులు ఏడుకొండలు, కొమర శ్రీనివాసరావు, ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.



## కోగిర.జై సీతారామ్ శతజయంతి సందర్భంగా ఘననివాళి

జన సముద్రం న్యూస్,15 నవంబర్,అనంతపురం. కవికాకి .కోగిర జై సీతారామ్ గారి శత జయంతి సందర్భంగా స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ నందు సాహితీ మిత్ర సంస్థల ఆధ్వర్యంలో జై సీతారాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కవి, విరసం మాజీ సభ్యులు జెట్టి జయరామ్, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, విశాలాంధ్ర బుక్ హౌస్ విశ్రాంత మేనేజర్ జయరాములు గారు మాట్లాడుతూ 1971 నవంబర్ 14వ తేదీన దిగంబర కవుల సమక్షంలో జరిగిన కవి సమ్మేళనంలో జై సీతారామ్ చదివిన కవితను శ్రీ శ్రీ మెచ్చుకుంటూ అభినందించారు ,ఆయన రచించిన అక్షర సైన్యం పుస్తకాన్ని అప్పట్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేను ఆవిష్కరించానని జెట్టి.జయరామ్ గుర్తు చేశారు ఆయన రచనలు గొప్ప కవిగా, కవికాకిగా పేరు తెచ్చాయని , అనంతపురం మాండలిక యాసలో తనదైన శైలిలో కథలు, కవిత్వం, పద్యాలు, నాటక రచనలు చేశారు ,హార్మోనియం,తబలా విద్వాంసులు,సహజ చిత్రకారులు కావడంతో నిత్యం ప్రజల్లో మమేకమైనారు. కోకిల వసంతకాలం లో మాత్రమే రాగాలు తీస్తుందని అదే కాకి నిత్యం ప్రజలను మేలుకొలుపుతుందని కావున నేను కవికాకీ బిరుదుకు అర్హుడనని , ఇష్టపూర్వకంగా బిరుదును స్వీకరించిన ప్రజాకవి అంటూ ఆయన సాహిత్య కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా నాయకులు కేఎల్ఎం ప్రసాద్, టి ఎన్ రసూల్, విశాలాంధ్ర సిబ్బంది సి శ్రీనివాసులు, హరీష్ ,మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి ఓటు కొరకు అందిన లదరఖాస్తులు 7,184: డిప్యూటి తహాశీల్దార్ బత్తులవాణి



జన సముద్రం న్యూస్ మాచర్ల రూరల్ నవంబర్ 15.క్రిష్ణ-గుంటూరు ఎం. ఎల్.సి ఓటర్ల జాబితాలో ఓటు నమోదు కొరకు మాచర్ల నియోజకవర్గ పరిధిలో 7,184 అర్జీలు అందినట్లు డిప్యూటి తహాశీల్దార్ బత్తుల వాణి తెలిపారు. ఆమె తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మాచర్ల టౌన్, రూరల్ నందు 3,414, వెల్దుర్తి మండల పరిధిలో 715, కారంపూడిలో 1063, రెంటచింతలలో 1009, దుర్గిలో 983 అర్జీలు నేరుగా, ఆన్లైను ద్వారా అందినట్లు వివరించారు. మండలాల వారిగా, మాచర్ల టౌన్లో బూత్ లెవల్ అధికారులు ఆర్జీలను తనిఖీ చేసి సహాయ నమోదు అధికార్లకు సిఫార్స్ చేస్తారని వివరించారు. అర్జీదారులు బిఎల్ఎలకు సహకరించాలని సూచించారు.



## శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### వీరభద్ర స్వామి గుడి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబర్ 15:-రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులకు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి గుడిలో గుగ్గిలం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని భక్తుల సౌకర్యార్థం శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక భక్తుల కోరిక నెరవేరడంతో నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారికి గుగ్గిలం పూజ నిర్వహించి మహా దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి ఆలయం ఈవో రమణారెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ యువజనోత్సవ పోటీల అవార్డుల ప్రధానం

జన సముద్రంన్యూస్ ,నవంబర్ 15 ,మాచర్ల. 2024 -25 విద్యా సంవత్సరమునకు బాలల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ మాచర్ల వారు మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలాలలోని 30 ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 20 యొక్క అంశాలలో 43 విభాగాల్లో జరిగిన పోటీలో 390 మంది విజేతలకు యువజన ఉత్సవ పోటీల బహుమతులు స్థానిక వైభవ ఫంక్షన్ హాల్ నందు దానం చేయడం జరిగిందని రోటరీ రోటరీ యూత్ ఆక్టివిటీస్ కన్వీనర్ ఇక్కుర్తి శంకర్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిద్ధార్థ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ బి. సూర్య ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ అంశాల్లోనే కాకుండా క్రీడలు, డిబేట్, డాన్స్ ,వ్యాసరచన మొదలగు పోటీలలో పాల్గొంటే పోటీ తత్వము అవగాహన పెరుగుతుందని అని అన్నారు. కెసిపి జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడంలో రోటరీ క్లబ్ పాత్ర చాలా గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఐదు సైకిళ్లు కూడా పంపిణీ చేయడం జరిగింది. రోటరీ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ ఈ యువజన ఉత్సవాల్లో ఎంతోమంది విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొని ఎన్నో అనుభవాలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, కార్యదర్శి నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, ప్రోగ్రామ్ స్పాన్సర్ కాళంగి నాగేశ్వరరావు, డాక్టర్ మురహరి రావు,



రోటరీ సభ్యులు చెరుకూరి నరసింహారావు, టి.సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, నాగూర్ వలి, జి.రామ్మూర్తి, మేడం నాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, డాక్టర్ దశరథ్ , తుమ్మల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పీఈటీలు మొదలగు వారు పాల్గొన్నారు.

# హెచ్. ఐ. వి తో జీవించే వారికి షుగర్ మరియు బీ పీ పరీక్షలు తప్పనిసరి.

మాచర్ల జనసముద్రం న్యూస్ నవంబర్ 15.

హెచ్. ఐ. వి తో జీవిస్తూ ఏ ఆర్ టీ మందులు వాడేవారికి షుగర్ మరియు బీ పీ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని స్థానిక మాచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరనెంట్ డాక్టర్ ఉదయబాను తెలిపారు . స్థానిక మాచర్ల లింక్ ఏ ఆర్ టీ సెంటర్ నందు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నాన్ కమ్యూనికబుల్ డిసీజ్, సి డి సి, పెప్ఫార్, మరియు షేర్ ఇండియా సహకారంతో షుగర్ మరియు బీ పీ పరీక్షలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షుగర్ మరియు బీ పీ స్థితి తెలుసుకోవడం ద్వారా సకాలంలో మందులు వాడి దుష్ప్రభావాలను నివారించవచ్చని డాక్టర్ ఉదయబాను తెలిపారు. ప్రభుత్వం అందరికీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో అన్నిసేవాలు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ భాష మాట్లాడుతూ ప్రతి నెల 15వ తేదీ వైరల్ లోడ్ పరీక్షతో పాటు బీ పీ మరియు షుగర్ పరీక్షలు జరుపబడుతుందని, అదేవిధంగా ప్రతిరోజూ పరీక్షలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఏ ఆర్ టీ మందులు వాడడం ద్వారా శరీరంలో వైరస్ ను అదుపులో వుంచుకోవచ్చని తెలిపారు.ప్రతి ఆరునెలలకు ఒకసారి షుగర్ మరియు బీ



పీ పరీక్షలు చేయించుకోవాలి అని, షుగర్ మరియు బీ పీ పరీక్షలు చేసే విధానాన్ని ఆయన తెలియజేశారు. 50 మందికి వైరల్ లోడ్ తోపాటు షుగర్ బీ పీ పరీక్షలు చేసారు. కార్యక్రమంలో షేర్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ రత్న కుమార్, కౌన్సిలర్ శ్రీనివాసరావు , స్టాఫ్ నర్సు రాణి , రీడ్స్ సీ ఎస్ సీ పీ సి గౌస్, రీడ్ టీ ఐ సిబ్బంది మౌలాబీ , వై ఆర్ జి కేర్ సిబ్బంది దమయంతి, విహాన్ సిబ్బంది పూర్ణిమ, లింక్ వర్కర్ రోజా,పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మారుమోగి న శివాలయాలు.

పుల్లల చెరువు,నవంబర్ 15 జన సముద్రం న్యూస్

మండలంలోని శివాలయాలు శుక్రవారం శివనామస్మరణ తో మారుమోగిపోయాయి. మండలం లోని ముటుకు ల,శతకొడు,చాపలమడు గు,పుల్లల చెరువు లోని శివాలయాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.వేకువజామునలేచి భక్తులు శివపార్వతుల దర్శనం చేసుకొని స్వామి అమ్మవార్లను భక్తితో పూజించారు.స్వామి వారికి అబిషేకాలు ,ప్రత్యేకపూజలు నిర్వహించారు.పుల్లల చేరువులోని భవానీ శంకరాలయం లో శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.సాయంత్రం అన్నదానం,రాత్రికి స్వామి,అమ్మవార్ల ఊరేగింపు జరిగింది.



## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

### లక్కిరెడ్డిపల్లి శివాలయంలో ఘనంగా కోటి దీపోత్సవ కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 15 కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాలతో పాటు శివనామ స్మరణతో శివాలయాలు భక్తులతో మారుమోగాయి. తెల్లవారుజాము నుండి ఆలయాలలో భక్తులు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వ భారతి స్కూల్ సమీపంలోని రెడ్డివారిపల్లె మార్గంలో వెలసిన శివాలయంలో అర్చకులు హరీష్ స్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి , భుదేవమ్మ , ఆలయ కమిటీ సభ్యులు , పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నరు



## పిడికిటి వానిపల్లి హై స్కూలులో బంగారు బాలోత్సవాలు.

పుల్లల చెరువు,నవంబర్,15 జనసముద్రం న్యూస్ మండలం లోని నాయుడుపాలెం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పిడికిటివానిపల్లి హైస్కూలులో శుక్రవారం బంగారు బాలోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థుల తో మానవహారం ఏర్పాటు చేశారు. బాలల హక్కుల గురించి,బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. సమాజంలో ఆడపిల్లల నడవడికగురించి,పరిశుభ్రత గురించి వివరించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్న ,జయమ్మ, కాశమ్మ,హైస్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.



## పండగ లా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 15 రామాపురం మండలంలో ఉత్సాహంగా హసనాపురం గ్రామంలో, కుమ్మరపల్లి, పోలు వండ్లపల్లి, హసనాపురం కస్పా , మాలపల్లి , పెడ వాండ్లపల్లి, లో తేదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యత్వం తీసుకున్నటువంటి ప్రజలకు కలిగే లాభాల గురించి వివరిస్తూ ప్రజల చేత స్వచ్ఛందంగా సభ్యత్వాలు చేపించారు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌బిరెడ్డి ఆదేశాల మేరకు, లక్ష్మీబిప్రసాద్‌బిరెడ్డి సూచన మేరకు! తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు/ పునరుద్ధరణ కార్యక్రమం.హసనాపురం గ్రామం లో ఆ గ్రామ నాయకులు, నాగ సుబ్బారెడ్డిసహదేవ రెడ్డి, అల్లా బకాష్, రవి శంకర్ రెడ్డి, శివా రెడ్డి ,రమేష్ రెడ్డి, నిజాం, ఐ టి డి పి చాంపియన్ , మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, ఐ టి డి పి మిత్రుడు గణేష్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది.



## డి.ఈ. రాజశేఖర్ ని కలసిన పామిడి టిడిపి సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 15 ( పామిడి ) గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనల మేరకు పామిడి పట్టణ టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కరూరు శివశంకర్,గుత్తి పట్టణం నందు ఎలక్ట్రికల్ డి ఈ రాజశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించి పామిడి పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డుకి అడ్డగా ఉన్న కరెంటు పోల్స్ మరియు ఐరన్ పోల్స్ తీసేసి సిమెంట్ పోల్స్ వేయవలసిందిగా డి ఇ నీ కోరడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన డి ఇ రాజశేఖర్ కచ్చితంగా గుమ్మనూరు జయరాం చేపట్టిన అభివృద్ధి పనులకు సహకారం అందించి పామిడి పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ను మర్యాదపూర్వకంగా కలిసిన మాచర్ల నియోజకవర్గ జనసేన నాయకులు.

జన సముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 15.

ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలను నరసరావుపేట ఎంపీ కార్యాలయంలో మాచర్ల నియోజకవర్గ జనసేన నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బూస రామాంజనేయులు పలు విషయాలపై ఎంపీతో చర్చించారు. ఈ సందర్భంగా వారు ఎంపీ కృష్ణదేవరాయలను శాలువాతో సత్కరించారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు మృతి.

**ఆసుపత్రి వద్ద మృత శిశువుతో బంధువుల ఆందోళన... పోలీసులకు ఫిర్యాదు.**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 15)
ప్రసూతి వైద్యం కోసంహుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే అక్కడ వైద్యుల నిర్లక్ష్యానికి గర్భశిశువు బలైంది. బాధితులు తెలిపిన కథనం ప్రకారం .. వివరాల్లోకి వెళితే....కరీంనగర్ కు చెందిన కళ్లెం లక్ష్మి ప్రెగ్నెన్సీ డెలివరీ కోసం హుజూ రాబాద్ బుడిగ జంగ కాలనీలోని తన తల్లి గంధం రాజేశ్వరి వద్దకు వచ్చి, ఇక్కడే ఉంటూ రెగ్యులర్ గా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటుంది. లక్ష్మికి గురువారం రోజున సాయంత్రం పురిటినొప్పులు రావడంతో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తే,వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పిన వైద్యులు సమయానికి చికిత్స చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పుట్టిన ఆడ శిశువు మృతి చెందిందని బాధితురాలి బంధువులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాత్రి మృతి చెందిన శిశు మృతదేహంతో బాధితురాలు లక్ష్మీ భర్త కళ్లెం నాగరాజు, తల్లి రాజేశ్వరి, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. తమ పురిటి బిడ్డ మృతికి కారణమైన హుజరాబాద్ ప్రభుత్వ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు తల్లి రాజేశ్వరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.



## పట్టణంలో పల్లెలలో గుప్పుమంటున్న గంజాయి

**- విద్యార్థులే టార్గెట్ గా గాంజా గ్యాంగ్.**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 15)
విద్యార్థులే టార్గెట్ గా గంజాయి వ్యాపారులు చెలరేగిపోతున్నారు. మొదటగా ఒకరిద్దరికి అలవాటు చేసి వారితో తమ చైన్ ను పెంచుకునేందుకు వీరు ప్రయత్నం చేసి సక్సెస్ అవుతున్నట్లు సమాచారం.తాజాగా హుజురాబాద్,ఎల్కతుర్తి సమీపంలో ఎస్ ఆర్ కళాశాల వసతిగృహం లో శుక్రవారం ఐదుగురు విద్యార్థులు గంజాయి సేవిస్తుండగా పట్టుకుని హసన్ పర్తి పోలీసులకు అప్పగించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో సైతం అనేక గంజాయి కేసులు నమోదు అయ్యాయి...ఈ గంజాయి సప్లై చేసే బ్యాచ్ భద్రాచలం నుంచి వరంగల్,కరీంనగర్ జిల్లాలకు దొంగచాటుగా సరఫరా చేస్తున్నట్లు సమాచారం.కొంత మంది ముఠాగా తయారై కళాశాల విద్యార్థులే టార్గెట్ చేసుకొని గంజాయి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్టు సమాచారం.ఒకరిద్దరు విద్యార్థులను పరిచయం పెంచుకుని వారు ద్వారా గంజాయి నీ కళాశాల లోపలికి తీసుకెళ్ళి వ్యాపారం నడిపిస్తున్నట్లు సమాచారం. హనుమ కొండ లోని ఇంజనీరింగ్ కళాశాల లను టార్గెట్ గా చేసుకున్న ఈ గాంజా గ్యాంగ్,ఇటీవల హుజురాబాద్ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి నీ హనుమకొండ జిల్లా వేలేరు పోలీసులు అదుపులోకి తీసుకొని గాంజా గ్యాంగ్ లో సభ్యుడుగా గుర్తించారు. సైకిల్ సైతం లేని వ్యక్తులు కారులో తిరగడంతో వీరి వ్యాపారం పై మక్కువ పెంచుకున్న మరికొందరు వీరి ముఠా లో సభ్యులుగా చేరడంతో వీరి కార్య క్రమాలు దినదినం విస్తరిస్తూ పట్టణాలు కాకుండా పల్లెలకు సైతం విస్తరిస్తున్నాయి..



## కీసర: కీసర మండల వివిధ పరిధిలో 417 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తింపు

జన సముద్రం న్యూస్/కీసర ప్రతినిధి: కీసర మండలం పరిధిలోని వివిధ ప్రాంతాలలో దాదాపుగా 417 ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నట్లుగా ప్రాథమికంగా గుర్తించిన అధికారులు, ప్రత్యేక నివేదికను సిద్ధం చేయడం పై కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పై ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారిక యంత్రం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.



## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.

కూకట్ పల్లి, జనసముద్రం ప్రతినిధి నవంబర్ 15 షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# కులగణన దేశానికి రోల్ మోడల్

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



(కరీంనగర్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి నవంబర్ 15) తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని 22వ డివిజన్ పరిధి వావిలాల పల్లిలో చేపట్టిన కుల గణన ఇంటింటా సమగ్ర సర్వేను వెలిచాల రాజేందర్ రావు స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి-శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత పకడ్బందీగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా సమగ్ర సర్వేను చేపట్టిందని పేర్కొన్నారు. సర్వే తో ఇంకా అనేక ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కుల గణన చేపట్టకుండా కాలయాపన చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. దేశంలోనే ఈ సర్వే ఆదర్శంగా నిలుస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వమే త్వరలో కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందకుండా అన్ని వివరాలను సర్వే సిబ్బందికే అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న దని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి-శ్రీనివాస్, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ టౌన్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం.

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 15) కరీంనగర్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నందు గురువారంనాడు కరీంనగర్ టౌన్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల యందు ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని విరివిగా ఉపయోగించాలన్నారు. దీని వలన పాత నేరస్థులు పట్టుబడుటకు వీలుంటుందన్నారు..ఈ సమావేశంలో ఇతర అనేక అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఇళ్లకు వేసి వున్న తాళాలు పగలగొట్టి, ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలనీ సూచించారు. మోసపూరిత నేరాలకు పాల్పడి , నమోదైన కేసుల్లో గల నిందితులపై గౌరవ కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్ మరియు బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే టౌన్ డివిజన్ నందు గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో ట్రాఫిక్ సిబ్బందిని కేటాయించాలన్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్.సి. మరియు ఎస్.టి. కేసులు , పోక్సో కేసులపై సమీక్షించారు.అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం రవాణా , పేకాట వంటి వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. చాలా కాలం నుండి పెండింగ్ లో వున్న కేసుల వివరాలు వాటికి గల కారణాలు తెలుసుకుని వాటిని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో గల నాన్ బైలబుల్ వారెంట్స్ ని అమలు చేయాలన్నారు.రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు విజయకుమార్, గోపతి నరేందర్, డివిజన్ కి చెందిన ఎస్ హెచ్ ఓ అధికారులైన ఇన్స్పెక్టర్లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15 మహబూబబాద్ మండల పరిధిలోప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మహబూబాబాద్ మండల కేంద్రంలోని ముడుపుగల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం దాన్నే ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారుఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే రైతన్నలు ఉన్నారు కాబట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు...ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాల లో ఎవరైనా మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.సందర్భంగా ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసి ఉపాధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు, యూత్ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు ,ఎంపిటిసిలు ,వార్డ్ నెంబర్లు ,కార్యకర్తలు ,అధికారులు, రైతులు పాల్గొన్నారు

# మున్సిపల్ పారిశుద్ధ కార్మికులే ప్రత్యక్ష దైవాలు.దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి. కార్తీక మాస కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 10 26 25 28 వార్డులోని మున్సిపల్ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రత్యక్ష దైవాలని వారి వల్లే పట్టణం పరిశుభ్రంగా ఉన్నదని అన్నారు. మున్సిపల్ కార్మికులను ప్రజలు నాయకులు ఉద్యోగులు గౌరవప్రదంగా మెలగాలని అన్నారు. పట్టణ ప్రజల పరిశుభ్రత ఆరోగ్యం కాపాడే క్రమంలో వారి పాత్ర చాలా కీలకమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులను సిబ్బందిని తక్కువ చేసి చూడరాదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇప్పించిన ఘనత నాటి కాంగ్రెస్ ప్రభుత్వాని దని అన్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని మున్సిపల్ కార్మికులతో సిబ్బందితోనే పట్టణ అభివృద్ధి సాధ్యమని పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహా, వార్డు పెద్దలు మాటూరి బాలేశ్వర్, పలుగుల ఆగేశ్వరరావు, నాయకులు రత్న రాజశేఖర్, బింగి నరేష్, పాలడుగు శేఖర్, భూపాల్ రెడ్డి, మున్సిపల్ జవాన్ శ్రీధర్, లైన్మెన్ విజయ్, మున్సిపల్ ఆటో కార్మికులు, పారిశుద్ధ సిబ్బంది శంకర్ నాయక్, కొండయ్య, రాములు నాయక్, శంకర్, ప్రవీణ్, మహిళా కార్మికులు సునీత ,ఎల్లమ్మ, యాదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కార్తీక పున్నమి సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న చైర్మన్ అయిత రాములు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని, శుక్రవారం రోజు ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ,ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు మరియు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి ఘట్టాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు గురు స్వామి, ఉపాధ్యక్షులు చామ రవీందర్, చింత రవి మంచుకొండ వినోద్, మరియు సభ్యులు పోకల సోమన్న,సుగ్గుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన జేష్ఠ

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వరావుపేట వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా అశ్వరావుపేట పట్టణంలో జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్లో పళ్ళు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం అమ్మ సేవాసదనంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం కరెంటు లేక ఇబ్బంది పడుతున్న రెడ్డిగూడెం గ్రామంలో అక్కడ ఉన్న కుటుంబాలకు ఎల్ఈడి బల్బులు సమకూర్చి వారికి అందించడం జరిగింది వారి గ్రామంలో వెలుగులు నింపడం జరిగింది ఈ కార్యక్రమంలో కోఆప్షన్ పాషా. బాలయ్య. శ్రీనివాస రావు. పానుగంటి రాణాప్రసాద్. వసంతరావు. గుజ్జు వెంకటేశ్వరావు. గండేటి సీతారాం. సింహాచలం. వెంకన్న బాబు.యూత్ కాంగ్రెస్ రాంబాబు. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి:- అర్ధరాత్రి దారిదోపిడి పాల్పడుతున్న బీర్బల్ సింగ్, నరేష్, భాగ్యందర్ సింగ్, రవి అని నలుగురు దోపిడి దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు

కూకట్ పల్లి జనసముద్రం నవంబర్ 15

మీడియా సమావేశంలో తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధి కేపిహెచ్బి పోలీస్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నలుగురు దారి దోపిడి దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ కెపిహెచ్బి ప్రాంతంలో అర్ధరాత్రి పూట దారిదోపిడికి పాల్పడుతున్న గండి మైసమ్మ కు చెందిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. నిందితులందరూ కుత్బుల్లాపూర్ మండలం గండి మైసమ్మ చౌరస్తా దగ్గరలో ఉన్న డబుల్ బెడ్ రూం హాలో నివాసం ఉంటూ దారి దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితుల నుండి రెండు మొబైల్ ఫోన్స్ స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ఫారాలు రోడ్డు పాలు

### అర కిలోమీటర్ పొడవునా జాతీయ రహదారి పక్కన దర్శనం..

### సిబ్బందితో కమిషనర్ సేకరణ



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం నవంబర్ 15 సమగ్రకుటుంబ సర్వే ఫారాలు రోడ్డు పాలయ్యాయి. జాతీయ రహదారి పొడవునా ఫారాలు దర్శనమిచ్చాయి.మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి దాటిన తర్వాత మేడ్చల్– నిజామాబాద్ దారిలో రేకుల బావి చౌరస్తా నుంచి భారత్ పెట్రోల్ బంక్ వరకు 44వ జాతీయ రహదారి పొడవునా గురువారం సాయంత్రం సమగ్ర కుటుంబ సర్వే ఫారాలు దర్శమిచ్చాయి. ఈ విషయంపై సమాచారం అందుకున్న మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి హుటాహుటీనా సర్వే ఫారాలు పడిన చోటుకు సిబ్బందితో కలిసి వెళ్లారు. అన్ని ఫారాలను సేకరించి, తన వాహనంలో కార్యాలయానికి తీసుకెళ్లారు. దేశానికే దిక్సూచి, సామాజిక న్యాయం అంటూ అత్యంత ఆర్భాటంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే ఫారాలు రోడ్డుపై కన్పించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమైన కమిషనర్ ను వివరణ కోరగా జాతీయ రహదారి వెంట సమగ్ర కుటుంబ సర్వే పడి ఉన్నట్టు తనకు వచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి, దరఖాస్తులను సేకరించామన్నారు. అర కిలో మీటర్ మేరకు దరఖాస్తు ఫారాలు పడి ఉన్నాయని చెప్పారు.



## అధ్యపక్ జూనియర్ కాలేజ్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం నవంబర్ 15

మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ నూతనంగా ఏర్పాటు చేసిన అధ్యపక్ జూనియర్ కాలేజ్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, జనార్దన్ రెడ్డి, ప్రసాద్, రఘునాథ్, బాలు,శ్రీధర్ గౌడ్, మురహరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాచూర్ గ్రామంలో ఒకే కుటుంబంలో ఇద్దరికీ గ్రూప్ 4 లో ఉద్యోగాలు

వెల్దండ,నవంబర్,16(జనసముద్రం న్యూస్)



టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 4 ఫలితా ల్లో రాచూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుం బంలో ఇద్దరు ఉద్యోగాలు సాధించారు.మం డల పరిధిలో ని రాచూర్ గ్రామానికి చెందిన గంగ దారి వెంకటేష్ (బైక్ మెకానిక్) స్వరూప కుమారుడు గంగాధారి శ్రీకాంత్,కూతురు గంగధారి లలిత గ్రూప్ 4 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారు. గంగధారి శ్రీకాంత్ నాగర్ కర్నూల్ జిల్లా కేం ద్రంలోని భూపరి పాలన విభాగం లో జూని యర్ అసిస్టెంట్ గా,కూతు రు గంగధారి లలిత ఉస్మానియ యూని వర్శిటీలో జూని యర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు సాధించారు. కుమారుడు కూతురు ఉద్యో గాలు సాధించ డం పట్ల తల్లిదండ్రులు కుటుం బ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం నవంబర్ 15 శ్రీ హరి హర దేవస్థాన చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో అభిషేకం మరియు ప్రత్యేక పూజలలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ .ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ,పాదం సూర్య,గడ్డం వీర , పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు మూర్తి, వర్రె నాగరాజు, అశోక్ ముదిరాజ్, పాల్గొన్నారు

# కార్తీక పున్నమి త్రీలింగేశ్వర స్వామి ఘనంగా ప్రత్యేక పూజలు

### త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో తాజ్ పూర్ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో ఈరోజు తాజ్పూర్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజల కి ముఖ్యఅతిలుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా – మహేందర్ రెడ్డి, బిఆర్ స్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ క్యామ మల్లేష్ , దూడిమెట్ల బాలరాజ్ యాదవ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు ఆ పరమశివుని ప్రత్యేక పూజలు ప్రజలంతా నిర్వహిస్తారని అందులో భాగంగానే ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే ఆ శివయ్య ఆశీస్సులతో వర్షాలు కురిసి పాడి పంటలు రైతులు అందరూ ఇక్కడ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య బిఆర్ స్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ అనంతరం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్ మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య, ఓరుగంటి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కూతాడి సురేష్,దండబోయిన బాలరాజుయాదవ్ జనగాం మహేష్, జి.శ్రీశైలం, నాగారం నరేష్, కట్కూరి నరేష్ గౌడ్, ప్రేమ్,గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## బాలల దినోత్సవం సందర్భంగా శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్ ఆధ్వర్యంలో కంకర బోర్డ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 270 విద్యార్థినీ విద్యార్థులకు న్యూట్రిషన్ కిడ్స్ అందించడం జరిగింది



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15 ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాలోత్ కొట్య నాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మా పాఠశాలకు చాలా మంచి పేరు ఉన్నది, కానీ ఏలాంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నాం. కావున మీ సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ ద్వారా మా పాఠశాలకు 4 ఫ్యాన్లు బహుమతిగా ఇవ్వాలని కోరుతున్నాం. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు న్యూట్రిషన్ కిడ్స్ అందించిన మీకు, మీ సంస్థ ప్రతినిధులకు మా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ సమాజసేవే ధ్యేయంగా ముందుకు వెళుతూ, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రి ని స్థాపించాము. మహబూబాబాద్ జిల్లాలో పేదవారికి సేవ చేయాలనే, సంస్థ స్థాపించి ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తూ ముందుకు పోతున్నాం. ఈరోజు బాలల దినోత్సవం సందర్భంగా సంస్థ తరపున పిల్లలకు ఏదో చేయాలని ఉద్దేశంతోనే మీ కంకర బోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది. అదేవిధంగా మీ కోరిక మేరకు మీ పాఠశాలకు ఫ్యాన్లు ఏర్పాటు చేపిస్తాను. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తం అని పాఠశాల ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు కోట్యా నాయక్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, సూపర్వైజర్ వంకుడోత్ రమేష్ పవర్, మేనేజర్ ధరావత్ బాలునాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోత్ లక్ష్మణ్, ఆంగోత్ అఖిల్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, వెన్నెల, అనసూయ, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సోమయ్య, రమ, మాధవి, సయ్యద్ అనీష్ ఫాతిమా, ప్రసాద్, శకుంతల, వెన్నెల ప్రియదర్శిని, తిరుమలయ్య, వెంకటేశ్వర్లు, సునీత, శ్రీనివాస్, ఉమాదేవి, నరేందర్, మల్లికార్జున్, ప్రసాద్, నిర్మల, తిరుమల బిక్షం, విజయ శ్రీ, నాగరాజు, బిక్షపతి, రాజు, అంగన్వాడి పాఠశాల అంగన్వాడి ఉపాధ్యాయురాలు వసంత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఎస్సీ ఎస్టీ ల భూములను కబ్జా చేసిన భూమాపియా దారులను కటకటాల్లోకి వేయాలి**

**విచారణ జరిపించి ఎస్సీ ఎస్టీ ప్రజలకు పాస్ బుక్కులు ఇప్పించి వారి భూములకు రక్షణ కల్పించాలి**

**జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన**

**ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కత్తి వెంకన్న**

**బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15 మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల లోని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వారి నివాసంలో జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి మహబూబాబాద్ లోని పాత కలెక్టర్ ఆఫీస్ పక్కన సర్వేనెంబర్ 286లో పట్టా భూమిలో కత్తి ఎల్లమ్మ మరియు కత్తి వెంకన్న తమ చేనులో పనిచేస్తుండగా నాగుల కొమురయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, వెంకట లక్ష్మణ, వీరయ్య వీరి కొడుకులు, ఎండి షరీఫ్ మరి కొంతమందితో వచ్చి కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిపై అట్రాసిటీ నమోదు చేయాలని కోరారు. మానుకోట గిరిజన జిల్లాలో ఎస్సీ ఎస్టీల భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ కల్పించాలి అదేవిధంగా మహబూబాబాద్ గిరిజన జిల్లాలో కొంతమంది భూ కబ్జాదారులు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించుకుని రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్టర్ అధికారులను, మున్సిపాలిటీ అధికారులను ప్రలోభ పెట్టి లక్షల రూపాయలలో వారికి ఆశ చూపి అక్రమ అనుమతులు పొందుతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేకపోయింది. అందువల్ల మహబూబాబాద్ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ అక్రమలకు గురికాకుండా ఎస్సీ ఎస్టీ ప్రజలకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా మానుకోట జిల్లాలో ఉన్నటువంటి భూ మాఫియా దారులను భూ కబ్జా కోరులను కటకటాల్లోకి వేయాలని కోరారు. దీనికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ అధికారులను ఆదేశాలు జారీ చేస్తానని గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

### - ఐజెయూ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 15) డెహ్రాడూన్: ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యవర్గ సమావేశాలు గురువారం నాడు ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు ఐజెయూ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర అటవీశాఖ మంత్రి సుబోధ్ అనియాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..అంతకుముందు శ్రీనివాస్ రెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ దేశంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, వారికి ప్రత్యేక రక్షణ చట్టం కావాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై జర్నలిస్ట్ సమాజంలో చర్చ జరుగుతున్నదని, తమ సంఘం దీనిపై వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టిందని తెలిపారు. జర్నలిస్టులకు స్వేచ్ఛకావాలని అందుకు తాము కట్టుబడి ఉన్నామని చెపుతున్న పాలకులు ప్రత్యేక రక్షణ చట్టం తేకపోవడం విచారకరమన్నారు.జర్నలిస్టులకు1955లో ఆనాటి పార్లమెంట్ చేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ను నేడు మరింత పటిష్టం చేయాల్సింది పోయి అందుకు విరుద్ధంగా కార్మిక చట్టాల కోడిఫికేషన్ పేరుతో దాన్ని పూర్తిగా రద్దు చేయడం ఆందోళనకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా తెచ్చిన బిల్లును దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తమ సంఘం కూడా దీనిపై నిరసనలు, ఆందోళనలు పెద్దఎత్తున చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి పెండింగులో ఉన్న ఈ బిల్లును తిరిగి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయమన్నారు.గతంలో ఉన్న చట్టంస్థానే కొత్త చట్టం వస్తున్నదంటే గతం కంటే ఎక్కువ ఉపయోగాలు జర్నలిస్టులకు ఉండేలా బిల్లు ఉండాలి తప్ప గతంలో ఉన్న సౌకర్యాలను తగ్గిస్తూ నిర్ణయాలు తీసుకోవడం తగదని శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వానికి హితవు పలికారు.

## తిరుమలాపురం కనకటి వీరన్న అల్లుడు బైరి మహేష్ ప్రగడ సానుభూతి తెలిపిన డోర్నకల్ శాసనసభ్యులు

### రాంచంద్ర నాయక్ .



జన సముద్రం (డోర్నకల్ డివిజన్)డోర్నకల్ నియోజవర్గం కురవి మండలం తిరుమలాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కనకటి వీరన్న అల్లుడు బైరి మహేష్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి ఇంటికి వెళ్లి ప్రగడ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్ర నాయక్ మహబూబాబాద్ జిల్లా టీపీసీసీ కో ఆర్డినేటర్ బండి శ్రీను , మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ , కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం , కురవి మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ , కురవి మండల నాయకులు బండారి సూర్యనారాయణ , డోర్నకల్ అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జి కొర్ని సురేష్ , గ్రామ మాజీ సర్పంచ్ కొర్ని రాంబాబు, గ్రామ పార్టీ నాయకులు కల్లెపు శ్రీనివాస్ , కల్లెపు వెంకన్న, కల్లెపు వీరన్న గారు, కల్లెపు అచ్చన్న, పూల యాకన్నా, కొత్తపెల్లి మహేష్ కల్లెపు గోవర్ధన్ , కొత్తపెల్లి నారాయణ, పూల రవి, దోసపాటి నారాయణ, పూల వెంకటయ్య, గ్రామ యూత్ నాయకులు కనకటి శ్రవణ్, దోసపాటి మహేష్, కొత్త విజయ్, మరియు గ్రామ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 15
మహబూబాబాద్ పార్లమెంట్ ములుగు నియోజకవర్గం జాకారంలోని గిరిజన యూనివర్సిటీలో ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా గారి150వ జయంతి వేడుకలు "గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అనంతరం బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు.
ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శరత్ ఐఏఎస్ ,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ,జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి నాయక్ ,జిల్లా కలెక్టర్ దివాకర్ ,ఐటీడీఏ పీఓ చిత్ర ,డీ,ఎఫ్,ఓ అధికారులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# మృతి చెందిన కుటుంబానికి రాకేష్ రెడ్డి క్వింటాల్ బియ్యం అందజేత

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 15) వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన తాండ్ర లక్ష్మణ్ కుమారుడు తాండ్ర శ్రీహస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆ కుటుంబానికి కొమ్మిడి రాకేష్ రెడ్డి క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దులపురం వెంకటేష్,గంజి లక్ష్మీనారాయణ, రాకేష్ రెడ్డి, సతీష్ కుమార్, కొండల్ రెడ్డి,విద్యాసాగర్,సునీల్,సతీష్ గౌడ్, మధుసూదన్, శ్యామ్, కాంతు, సమ్మయ్య, రాయ మల్లు, గట్టయ్య, మోహన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మాధవరాయ స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాధపూర్ గ్రామా సమీపంలో మాధవరాయ కొండపైన శ్రీ మాధవరాయ స్వామి కళ్యాణ వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొ న్ను.ఈ సందర్భంగా మాధపూర్ గ్రామస్థులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిని ఘనంగా స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శాలువాతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సన్మానించారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 15
కీర్తిశేషులు.గట్టిగుండే విద్యాసాగర్ జయంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు వారి స్నేహితులు.. కార్యక్రమంలో విద్యాసాగర్ గారి స్నేహితులు పాల్గొని అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించిన విద్యాసాగర్ గారి కుటుంబ సభ్యులకు మరియు వారి స్నేహితులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం






జనసముద్రంన్యూస్, నవంబర్ 15,
మాచర్ల నియోజకవర్గం.
పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను ఎలా తయారు చేసుకోవాలి, వాటిని ఏ విధంగా అమలుపరచుకోవాలనే అంశాల పై గ్రామపంచాయతీ సర్పంచులకు, ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీడీవో ప్రసాద్ రావు , మరియు యు.ఓ పి. ఆర్ డి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దుర్గి లోని దుర్గా దేవాలయంలో జరిగిన కార్తీక పౌర్ణమి వేడుక





జనసముద్రంన్యూస్, నవంబర్ 15.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామంలోని దుర్గా దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో మహిళలు, పిల్లలు, పాల్గొన్నారు.

# గ్రామాలలో కూడా రాత్రి వేళలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. బ్రీతింగ్ అనలైజర్ (మిషన్) తో గ్రామాలకు కరీంనగర్ సిపి రావాలి.








జనసముద్రంన్యూస్ ,15 నవంబర్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) అభిషేక్ మహంతీ పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాలను కూడా సందర్శించాలని సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు, మేధావి వర్గాలు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.
హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంటపట్టణాలకేపోలీస్శాఖపరిమితమవుతు న్న విషయం తెలిసిందే.
కానీ రాత్రి వేళలో ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామాన్ని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతీ స్వయంగా సందర్శించి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నారు.
స్థానిక ఇల్లందకుంట పోలీసులు టేకుర్తి గ్రామానికి అలా వచ్చి ఇలా వెళుతూ ఉండడం విశేషం.
యువత మద్యానికి బానిసై భవిష్యత్తును కోల్పోతున్నారు. యువత సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ సిపి అభిషేకం మహంతీ తక్షణమే టేకుర్తి గ్రామాన్ని దత్తత తీసుకోవాల్సిన ఆవశ్యకతఎంతైనాఉందని మహిళలు కోరుతున్నారు.
పోలీస్ సిబ్బంది "బ్రీతింగ్ అనలైజర్" (మిషన్) తో సందర్శిస్తేనే ప్రభుత్వానికి మెరుగైన ఆదాయం సమకూరుతుంది. యువత బతుకులు బాగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
రాత్రి వేళలో కొందరు యువత మద్యం సేవించి రోడ్లపైసంచరిస్తూ...విచ్చలవిడిగావ్యవహరిస్తున్నారు.
డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తే ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకునేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని మహిళలు విన్నవిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ పోలీస్ బాస్ పట్టణాలకు పరిమితం కాకుండా గ్రామాలకు విచ్చేసి క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లితే నేరాలు తగ్గే అవకాశాలు మెండుగా ఉంటాయని మహిళలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎర్ర జెండాను ఆదరించండి..ప్రజా పోరాటాలను బలపరచండి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు





యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.15,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 15 నుండి డిసెంబర్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ పట్టణంలో ఇల్లులకు తిరిగి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పాల్గొని మాట్లాడుతూ ఎర్ర జెండాను ఆదరించి,ప్రజా పోరాటాలను బలపరిచి సిపిఎం నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగావిరాళాలుఇవ్వాలనినర్సింహ్మాపిలుపునిచ్చారు.
యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం డిసెంబర్ 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం,ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలని ఆయన అన్నారు.జిల్లా ఏర్పడి 8 ఏళ్లు గడిచిన ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదని అన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న,సన్న కారు,మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బిల్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.మూసి జల కాలుష్యాన్ని నివారించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మాటలు తప్ప చేతలు లేవని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మూసి జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్నయంగా గోదావరి జలాలు అందించాలని కోరారు.జిల్లాలో నెలకొల్పిన ఎయిమ్స్ వైద్య సంస్థ పూర్తిస్థాయి వైద్యాన్ని అందించలేకపోతుందని ఇప్పటికైనా ప్రభుత్వం బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ కు తగిన నిధులు కేటాయించి అన్ని రకాల వైద్యము అన్ని రకాల వైద్యంఅందించాలని సూచించారు.రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమాలు రూపొందిస్తున్నామని ఈ ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమటిరెడ్డి చంద్రారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి వవల్దాసు సతీష్ కుమార్,మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24వ తారీఖు వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం





మౌలాలి నవభూమి నవంబర్15: ప్రతినిధి
తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు బూత్ అధ్యక్షులతో మౌలాలి డివిజన్ వర్క్ షాప్ డివిజన్ బిజెపి అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు అధ్యక్షతన మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆఫీసులో సమావేశం నిర్వహించడం జరిగింది .సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకులు నరసింహ గౌడ్, హాజరైనారు డివిజన్లో క్రియాశీలక సభ్యత్వం 25 మందికి పైగా చేయటం మిగిలిన వారు కూడా క్రియాశీలక సభ్యత్వానికి దగ్గరలో ఉండటం ప్రశంసనీయమని పాల్గొన్న నాయకులందరూ పేర్కొన్నారు ఈ సమావేశం లో స్థానిక కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం ప్రతి ఒక్కరు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాజీ బీజేవైఎం అధ్యక్షుడు భాను ప్రకాష్, మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాసరావు, మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, మల్కాజ్గిరి బిజెపి సీనియర్ నాయకులు శేఖర్ యాదవ్, జగదీష్ యాదవ్, ఒగ్గు మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, యాదగిరి, కిరణ్ యాదవ్, మరియు డివిజన్ ఉపాధ్యక్షులు ఫణిందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి శివ గౌడ్, మరియు బూత్ అధ్యక్షులు సత్యవతి, మోహన్ రావు, రామకృష్ణ,గాంధీనగర్ గణేష్ ,అనిల్, అఖిల్ బీజేవైఎం నాయకులు వంశీధర్ రెడ్డి రమణ, జాంగిర్, మహేష్, ప్రసాద్ సాయిబాబు, రెహనా, మరియు అనేకమంది బూత్ అధ్యక్షులు ఈ సమావేశం లో పాల్గొన్నారు, డివిజన్ అధ్యక్షులు సాయిబాబు మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా కమిటీ కి వివరాలు ఇవ్వడం జరుగుతుందని 25వ తారీకు లోపు బూత్ కమిటీలు పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు.మౌలాలి డివిజన్లో అత్యధిక సభ్యత్వ నమోదు పూర్తి చేసిన కార్యకర్తలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్







జనసముద్రం న్యూస్ నవంబర్ 15:
పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండల కేంద్రంలోని మల్కాపూర్,మరికల్, కన్మన్ కాల్వ,కొత్తపల్లి,గ్రామాలలో పిఎసిఎస్, ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కులకచర్ల పిఎసిఎస్, చైర్మన్ కనకం మొగులయ్య, చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, ప్రారంభించారు వారు మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు అలాగే రైతులు తమ యొక్క వడ్లను ఎండబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అనుకోవాలి అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోరి సన్న వడ్లను క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ కూడా ఇస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు దామోదర్ రెడ్డి,నరసింహ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,సలీమ్,రాజేందర్ రెడ్డి,శేఖర్, నీల్య నాయక్ రమేష్,కదర్,రాములు,శ్రీకాంత్,నరేందర్ మన్యం,నర్సింలు,అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన లకావత్ రాజు



జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ నవంబర్ 14
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వల గ్రామానికి చెందిన లకావత్ రాజు గ్రూప్-4 ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. ఈయన తల్లిదండ్రులు లకావత్ రామ్ కిషన్ ప్రమీల భాయ్ కుమారుడైన రాజు ఒకవైపు వ్యవసాయం చేస్తూ మరోవైపు గ్రూప్ ఫోర్త్ పరీక్ష రాశారు. ఆ పరీక్షలలో ఆయన మంచిర్యాల జిల్లాలో 68వ ర్యాంకు సాధించి రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం పొందారు. రాజు తండ్రి ఆటోడ్రైవర్ గా పనిచేస్తున్నారు.

## గంగారం లో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్‌రిపోర్టర్,గంగారం నవంబర్ 15
గంగారం మండల కేంద్రంలో ఈ రోజు బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణ పాక పాపారావు హాజరై బిర్స ముండా ఫోటో కు పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ.తొలి తరం స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ భగవాన్ బిర్స ముండా బీహార్ జార?ండ్ అటవి ప్రాతంలో అనేక మూలాలు ఉద్యమాలకు నాయకత్వం వహించాడు అని ఇతని యొక్క ఫోటోను భారత పార్లమెంటు సెంట్రల్ హాలులో ఏర్పాటు చేశారని ఇతని పేర జార?ండ్ లో విమాన శ్రాయని నెలకొల్పారు అని ఇతని యొక్క ఆశయాలను అన్ని ఆదివాసీ సంఘాల నాయకులు ఐక్యంగా ఉద్యమాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘాల ప్రతినిధి ముడిగా రాంచందర్.మోలకం లక్ష్మి నర్సు చుంచు శ్రీనివాస్ జెజ్జరి లక్ష్మి నర్సు.నర్సయ్య బుర్కా శ్రీ రాములు రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనిమియా వైద్య శిబిరం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 15
మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వరద బాధితుల కాలనీలో జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది సికిల్ సెల్ అనీమియా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ కాలనీలో ఉన్న కొలామ్స్, తోటి కులస్తులకు సికిల్ సెల్ అనిమియా వైద్య పరీక్షలను ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది, రాంబాబు, పోచయ్యపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి
## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం నందనం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలని,372 కొనుగోలు కేంద్రాల ద్వారా శుక్రవారం రోజు వరకు 97,812 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.88,845 పనుల ధాన్యాన్ని మిల్లర్లకు అందజేశామన్నారు.

## ఆర్ఆర్ పాన్ షాప్ ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్



యాదాద్రిభువనగిరిజిల్లానవంబర్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ గుడి ఎదురుగా బన్నీ ఫ్యామిలీ రెస్టారెంట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ పాన్ షాప్ ను మర్యాల గ్రామ మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్మిండ్ల దామోదర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం షాపు యజమాని షేక్ జిలానీకి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు నక్క నరేందర్,బాబు గౌడ్,షేక్ హసన్ అలీ,మౌలానా,ఇనైతుల్లా,శానూర్ మరియు పసియొద్దీన్,రషీద్,దేవా,రాజు,ఆకాష్, అన్వర్,బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాట సమరయోధుడు బిర్స ముండా : ఎంపీడీవో రామకృష్ణ .




జనసముద్రం న్యూస్, పినపాక, నవంబర్ 15.
భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు బిర్స ముండా అని పినపాక గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. నవంబర్ 2024న బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా పినపాక గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన గ్రామసభకు ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ,19వ శతాబ్దపు చివరి రోజుల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలియనేరియన్ ఉద్యమానికి సారధ్యం వహించాడని, 22 ఏళ్ళ వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించాడని తద్వారా స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచిన ఆయన గౌరవార్థం భారత పార్లమెంటు సెంట్రల్ హాల్లో అతని చిత్రపటం కూడా ఉంచారని తెలిపారు. బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తుల చేత పరిసరాల పరిశుభ్రత, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన, స్వచ్ఛమైన గ్రామ సంకల్పానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సభలో పాల్గొన్న గిరిజనులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ఉమామహేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి




యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని శ్రీ పంచ్చలకట్ట సోమేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు,డైరెక్టర్లు సోమ రవీందర్,పూస నాగార్జున,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన
## - జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం,
నవంబర్ 15( జన సముద్రం న్యూస్):
మండల పరిధిలోని రాంపూర్ లో పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ధాన్యం రోడ్లపై ఆరబెట్టి వాహనదారులకు ఇబ్బంది కలిగించవద్దని తెలిపారు. రోడ్లపై ఆరబెట్టడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తో పాటు, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శివాలయాలకు శివనామస్మరణతోఅధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



జన్నారం రిపోర్టర్
జనసంద్రం న్యూస్ నవంబర్ 15
మంచిర్యాలజిల్లాజన్నారంమండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలు శివనామ స్మరణతో మారుమవుతున్నాయి . కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని జన్నారం పట్టణంలోని సాయిబాబా దేవాలయం సమీపంలోఉన్నశివాలయంలోని శివలింగానికి వేద పండితులతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులుభక్తులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన చౌడపూర్ మండల నివాసులు




జనసముద్రం న్యూస్ నవంబర్ 15:
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఉద్యోగాలు ఎంపికైన అభ్యర్థుల జాబితా గురువారం విడుదల చేసింది వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండల కేంద్రం మక్తావెంకటాపూర్ తండా పరిధిలో కాట్రావత్ కిషన్ నాయక్ రుక్కా బాయి,మరియు ముడావత్ హీర్య బుజ్జి బాయి కుమారులైన,ఖాట్రావత్ చక్రధర్,మరియు మూడవత్ భోప్యా,ప్రభుత్వ ఉద్యోగం రావడం తండా వాసులంతా ఆనందా వ్యక్తం చేస్తూ తండా వాసులంతా శుభాకాంక్షలు వెలువెత్తారు.

## నవంబర్ 25న శ్రీ అలివేలుమంగా వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 15ం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొన్కల్ లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ అలివేలుమంగా వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ దేవాలయ అర్చకులు తెలిపారు. కార్తీకమాసంలో పురస్కరించుకొని శుక్రవారం ఆ దేవాలయంలో భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రెండు రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా ఈనెల 25న శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఉంటుందన్నారు.

## కందగిరి లక్ష్మీనరసింహస్వామి జాతరకు పోటెత్తిన భర్త జనం.



జనసముద్రం న్యూస్ నవంబర్ 15 (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా, కురవి మండలంలోని కందికొండ జాతర లో పాల్గొని, లక్ష్మీనరసింహస్వామి, మరియు వెంకటేశ్వర స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల, కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ దర్శించుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యంత ఎత్తైన, ప్రకృతి రమణీయతకు, ఔషద మొక్కలకు ఆలవాలమైన కందగిరి పర్వత శిఖరంపై వెలిసిన లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు కఠినమైన దారుల వెంట భక్తులు కదిలిపోతుంటారు అదే విధంగా మార్గమధ్యంలో గుహలో వెలసిన వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, భగవంతుని మహత్తు అన్నట్లుగా, నిత్యం ఏదో నీటితో నిండిఉండే కోనేరు నీటిని తలపై చల్లుకొని, అవకాశం ఉన్నవారు స్నానాలు చేసి లక్ష్మి నరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకుంటారు. అందుకే జాతరను కందగిరి లక్ష్మీనరసింహస్వామి జాతర అని పిలుస్తారు.
ఈ కార్యక్రమంలో కురవి మండల యూత్ నాయకులు కొర్ని అనిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊపిరి పోస్తున్న108 అత్యవసర నియోనెటల్ అంబులెన్స్ సేవలు
### నవజాత శిశువుల 108 అపర సంజీవని సేవలు అమోఘం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి జిల్లా పట్టణ కేంద్రంలో అత్యవసర నవజాత 108 శిశువుల అంబులెన్స్ సేవలు అమోఘం అప్పుడే బరువుతక్కువ పుట్టిన పిల్లలకు ఆయుష్షులు పోస్తున్నాయి ఈనెల 13వ తారీఖున ఒక ప్రైవేట్ క్లినిక్ లో నెలలు నిండక ముందే కాన్పులో శిశువు జన్మించడం జరిగింది ఆశిశువు బరువు తక్కువగా ఉండడం వలన గవర్నమెంట్ జిల్లా ఆసుపత్రికి రావడం జరిగింది అప్పుడే పుట్టిన శిశువు ఏడవకపోవడం తో జిల్లా ఆస్పత్రిలో ఉంటున్న108 నేనిటల్ అంబులెన్స్ కి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని జిల్లా ఆసుపత్రి నుండి నీలోఫర్ హైదరాబాద్ ఆసుపత్రికి ఉత్తమమైన ప్రథమ చికిత్స అందిస్తూ హాస్పిటల్లో అడ్మిట్ చేయడం జరిగింది. సరైన సమయంలో ఆ యొక్క శిశువుకు అమ్ము బ్యాగ్ ద్వారా కృత్రిమ శ్వాస అందిస్తూ నీలోఫర్ ఆసుపత్రి వరకు తీసుకెళ్లడం జరిగింది.
కుటుంబ సభ్యులు ఆ యొక్క శిశువును జాగ్రత్తగా అక్కడ వరకు చికిత్స అందుస్తూ తీసుకెళ్లినందుకు వాళ్ళు సంతోషం వ్యక్తం చేశారు 108 సేవలు చిన్నపిల్లల కోసం ఇటువంటి అంబులెన్స్ కేటాయించడం చాలా బాగుందని కొనియాడారు మంచి ప్రథమ చికిత్స అందించి తీసుకువెళ్లినందుకు ఈఎంటి మాధవిని మరియు పైలట్ అభిలాషను ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి సమయస్ఫూర్తితో తొందరగా హాస్పిటల్ చేర్పించడంలో పాత్ర పోషించినందుకు బంధువులు అభినందించారు రెండు రోజుల తర్వాత పేషెంట్ యొక్క బంధువులకు కాల్ చేసి శిశువు యొక్క వివరాలు ఎలా ఉందని అడిగి తెలుసుకుని శిశువు మంచిగానే ఉంది అని చెప్పడం వల్ల 108 సిబ్బంది ఈఎంటి మాధవి మరియు అభిలాష్ పైలట్ ఆ శిశువు ప్రాణాలు కాపాడినందుకు 108 లో సేవలు అందిస్తున్నందుకు చాలా గొప్ప అనుభూతిగ ఉందని చెప్పారు.

## ఘనంగా మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు



జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
అశ్వరావుపేటమండలనియోజకవర్గంలో వినాయకపురం గ్రామంలో మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వినాయకపురం పార్టీ కార్యకర్తలు.
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి జిల్లా ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక శాఖలలో మంత్రిగా బాధ్యతలు వహిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కంటి రెప్పల కాపాడుకుంటూ మన ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఈరోజు ఆయన జన్మదినం సందర్భంగా మా వినాయకపురం గ్రామంలో ఆయనపుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నామని ఆ దేవుడు ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరి ప్రార్థిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కుర్రం సింహాచలం .వేల్పుల నాగమహేశ్వరరావు .కాంగ్రెస్ పార్టీ మండల యూత్ లీడర్ శివరాశి వెంకన్న బాబు. కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు పోలిశెట్టి కృష్ణకుమారి.పోలిశెట్టి విశ్వేశ్వరరావు కొవ్వాసి హరిబాబు .పూనెం ముత్యాలరావు. కొవ్వాసి దుర్గారావు .ఎస్ కే జిలాని. లక్ష్మీనారాయణ చారి.ఆళ్ల రమేష్.భోగి వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాట సమరయోధుడు బిర్స ముండా : ఎంపీడీవో రామకృష్ణ .

జనసముద్రం న్యూస్, పినపాక, నవంబర్ 15.
భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు బిర్స ముండా అని పినపాక గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. నవంబర్ 2024న బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా పినపాక గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన గ్రామసభకు ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ,19వ శతాబ్దపు చివరి రోజుల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలియనేరియన్ ఉద్యమానికి సారధ్యం వహించాడని, 22 ఏళ్ళ వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించాడని తద్వారా స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచిన ఆయన గౌరవార్థం భారత పార్లమెంటు సెంట్రల్ హాల్లో అతని చిత్రపటం కూడా ఉంచారని తెలిపారు. బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తుల చేత పరిసరాల పరిశుభ్రత, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన, స్వచ్ఛమైన గ్రామ సంకల్పానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సభలో పాల్గొన్న గిరిజనులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం




జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారంఈరోజుభువనగిరి జిల్లా కేంద్రగ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనైనది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజేఏసీ జిల్లా అధ్యక్షులు శ్రీ మందడి ఉపేందర్ రెడ్డి గా హాజరైనారు. అతిథులుగా గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్రీ జడల అమరేందర్గౌడ్. మాజీమున్సిపల్చైర్మన్ ఎ.ఆంజనేయులు . కౌన్సిలర్ ఏవి కిరణ్ . పెన్షనర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి . ఆర్ ఆనందం. రిటైర్డ్ ఉపాధ్యాయులు బి జ్ఞానేశ్వర్ . చంద్రయ్య మాటూరి బాలేశ్వర్ గారు. పాఠకులు. గ్రంథాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముందుగా సరస్వతి చిత్రపటానికి పూలమాల చేసి జ్యోతి ప్రజ్వలన చేసినారు. పుస్తక ప్రదర్శన అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుదీర్ అధ్యక్షతన వహించారు. సమావేశ చివరలో ముఖ్యఅతిథులకుశాలువామెమెంటోలతోసన్మానించనైనది.

# డిండిలో ఘనంగా వడ్త్యా రమేష్ నాయక్ పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం నవంబర్ 15: డిండి :
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ పుట్టినరోజును పురస్కరించుకొని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శుక్రవారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి రమేష్ నాయక్ కు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,సీనియర్ నాయకులు పున్న లింగమయ్య,పీర్ మహమ్మద్,బల్మూల తిరుపతయ్య,చంద్రయ్య గౌడ్,పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్,కాసుల ఐలేష్ చారి,గుర్రంసురేష్,జయవర్ధన్,గొడుగుశ్రీశైలం,అన్వర్,జాంగిర్,బుష్పాక రామస్వామి,బాధమోని రామస్వామి గౌడ్,సత్తయ్య,రామచంద్రం,పొలం శేఖర్,హుస్సేని,కాల శ్రీశైలం,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పైన వరి ధాన్యం.ఆరబోస్తే ప్రమాదాలు జరిగే అవకాశం.

## - మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి





మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం,
నవంబర్ 15 (జనసముద్రం న్యూస్ ):-
రోడ్ల పైన వరి ధాన్యం ఆరబోసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నల్లటాపర్రు రాళ్లు అడ్డుపెట్టబట్టవద్దని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. శుక్రవారం కొల్చారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాజశేఖరరెడ్డి సందర్శించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. వరి ధాన్యాన్ని ప్రధాన రహదారులపై ఆరబోయవద్దని, అలాగే నల్లటాపరు రాళ్ళను పెట్టవద్దని రైతులకు సూచించారు అనంతరం సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న పోలీస్ శాఖ అధికారులు సంప్రదించాలని సూచించారు. రైతులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చేర్మెన్ నాగులుగారి మల్లేశం, మాజీ సర్పంచ్ ఉమ రాజా గౌడ్, గ్యాస్ కృష్ణ, బండి శ్రీనివాస్, నిగోళ్ల చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి హఠాన్మరణం.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి మరణంతో ఉపాధ్యాయ సబ్బండ వర్గాలలో విషాదఛాయలు.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 నవంబర్
కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం పరిధిలోని స్థానిక జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు "సాధుల వెంకట నరసయ్య" ఈ రోజు ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. వివరాల్లోకి వెళ్లితే ఇల్లందకుంట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల చిన్న కోమటిపల్లి లో సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు (సాధుల వెంకట నర్సయ్య) విధులను నిర్వహిస్తున్నారు.

ఉపాధ్యాయుడి మరణంతో కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయ సబ్బండ వర్గాలలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

వీరి మరణం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపాయి.

# భీముని పాదం జలపాతాన్ని అభివృధి కి సహకరిస్తా -

## జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ నవంబర్ 15
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో జాతీయ ఎస్ టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల సమాపంలోని భీముని పాదం జలపాతాన్ని సందర్శించారు ఉన్నత అధికారులతో అభివృధి పై సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ భీముని పాదం నుంచి జలధారగా వచ్చే నీటి ద్వారా నిత్యం పర్యాటక ప్రాంతంగా ఉన్న జలపాత అభివృద్ధికి సహకరిస్తామని, లార్డ్ భీమా పాదాల మీద నీరు ప్రవహిస్తుంది మరియు సూర్యుడుఉదయించినప్పుడు మరియు అస్తమించేటప్పుడు నీరు ఇంద్రధనస్సు రంగులలో ప్రకాశిస్తుందని అన్నారు...!!ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ ఎంపీడీవో ఎంఆర్ఓ శ్వేత ఐటీడీఏ ఇరిగేషన్ మరియు అగ్రికల్చర్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రమైన కొల్చారంలో నూతన స్వీట్ హౌస్ ప్రారంభం.

## - ప్రారంభించిన ఎస్సై మహమ్మద్ గౌస్








మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం,
నవంబర్ 15( జనసముద్రం న్యూస్):-
ప్రయాణికులకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వ్యాపారస్తులు వారి వృత్తిని సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ దేవ్ స్వీట్ హౌజ్ ను స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్,తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ సొసైటీ చైర్మన్ మనోహర్ లతో కలిసి ప్రారంభించారు. గ్రామ పురోహితులు కొలాచల కృష్ణశర్మ వేదమంత్రోత్సహరణల మధ్య షాప్ యజమాని చౌదరి బల్దేవ్ రామ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పండగలకు, పర్వదినాలకు,శుభకార్యాలకు అందుబాటులో ఉండే విధంగా నూతనంగా స్వీట్ షాప్ ను ఏర్పాటు చేయడం పట్ల షాపు యజమానిని అభినందించారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న కొల్చారంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ షాప్ దిన దినాఅభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రసిద్ధిగాంచిన షేక్ షహబద్దీన్ దర్గాతో పాటు జైన మందిర ఆలయం, రేణుక ఎల్లమ్మ ఆలయం, వీరభద్ర శివాలయాలు కలిగిన ప్రదేశంలో భక్తుల రాకడి ఎక్కువగా ఉంటుంది కనుక వినియోదారులు మరియు భక్తులు సద్వినియం చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. శుభకార్యాలకు స్వీట్ అవసరం వస్తే సుదూర ప్రాంతాలైన పోతంశెట్టిపల్లి కౌడిపల్లి మెదక్ ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేదని నూతనంగా షాఫ్ ఏర్పడడంతో వినియోగదారులకు ఆ సమస్య తీరనుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, ప్రేమ్కారామ్, బీమ్ సింగ్, హిరలాల్,ఏఎస్ ఐ తారా సింగ్,మాజీ ఉపసర్పంచ్లు చెన్నయ్య ,వై కృష్ణ,చిన్న రాములు,నాయకులు ప్రభాకర్, జె సంగమేశ్వర్, నాగరాజు,పాండ్ర వెంకటేశం, ఆనంద్, లైన్మెన్ సురేష్,నజీర్, లంబాడి శ్రీను, ప్రవీణ్,శ్రీనివాస్, జర్నలిస్టులు పోలీస్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వాములు శివ స్వాములు భజన కార్యక్రమం



దొనకొండ నవంబర్ 15( జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ సర్కిల్ లోని అడ్డరోడ్డు లో వేంచేసి ఉన్న విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల భక్త బృందం వారిచే
5 అరటి మండపాలతో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని జరిగించుటకు నిశ్చయించినారు
వినుకొండ బాలు ఆర్కెస్ట్రా వారిచే అయ్యప్ప స్వామి భజన గాన కచేరి నిర్వహించబడును అయ్యప్ప స్వామికి అభిషేకములతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి భజన కార్యక్రమాలు నిర్వహించుచున్నారు కనుక పరిసర ప్రాంతంలోని అయ్యప్ప స్వాములు మరియు శివ స్వాములు మాల ధరించిన స్వాములందరూ శనివారం సాయంత్రం 6 గంటలకు 16:11బీ2024 ,, విజయ ఆంజనేయస్వామి దేవాలయప్రాంగణం నందు జరుగును అందర్నీ ఆహ్వానిస్తున్నాం కావున ప్రతి ఒక్కరూ హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు మరియు తీర్థప్రసాదాలు బిక్ష ఏర్పాటు చేయటం జరిగింది స్వామి వారి ఆశీస్సులు అందరూ అందుకొన వలసిందిగా కోరుచున్నాము.

# ఎర్రబాలెంలోన జరిగిన కార్తీక పౌర్ణ వేడుకలు





జనసముద్రం న్యూస్, నవంబర్ 15, పల్నాడు జిల్లా ,
వెల్దుర్తి మండలం, మాచర్ల నియోజకవర్గం.
వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి దేవాలయంలోని శివాలయం లో కార్తీక పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆలయం లో ఏర్పాటు చేసిన జ్వాలాముఖి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలో గ్రామ మహిళలు, పిల్లలు, పెద్దలు, మాల ధరించిన శివయ్య స్వాములు, నాగేంద్ర స్వాములు పాల్గొన్నారు.

# దేగుల్ వాడి లో వీధి కుక్కల దాడిలో 16 మేకలు మృతి దుఃఖంలో బాధితుడు ఉప్పరి. రాంచందర్ చోద్యం చూస్తున్న మండల అధికారులు




కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 15
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దేగుల్ వాడి గ్రామంలో ఈ రోజు వీధి కుక్కలు రెచ్చిపోయయి గ్రామానికి చెందిన ఉప్పరి రామ్ చందర్ మేకలపై కుక్కలు దాడి చేశాయి ఈ దాడిలో 16 మేకలు మరణించాయి దీంతో లబ్దిదారుడు తీవ్రఆవేదనకు గురయ్యారు నాకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ అధికారులు స్పందించి ఆదుకోవాలని దుఃఖంతో వేడుకొన్నారు. ఈ విషయం పై పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది ఇప్పటి కైన జిల్లా మరియు మండల అధికారులు స్పందించి కుక్కల నిర్మూలన చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు డిమాండ్ చేశారు ఈ విషయం పై అధికారులు అలసత్వం వహిస్తే కుక్కలతో మనుషుల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.

# బయ్యారం పెద్ద చెరువుపై గుప్తా నిధుల కోసం నిన్న అర్ధ రాత్రి తవ్వకాలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 15 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో కట్ట మైసమ్మ విగ్రహాలతో సహా తీసుకెళ్లిన గుర్తు తెలియనిదుండగులు..
గుంతల చుట్టూ కుంకుమ, పసుపు,నిమ్మకాయలు పెట్టినట్లు ఆనావాళు ..జేసీబీతో కట్ట మైసమ్మ విగ్రహాన్ని తొలగించి ఆ పరిధిలో గుంతలు తవ్వి ఎక్కడికక్కడ సదును చేసిన వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు. స్థానికులు తవ్వకాలను చూసి కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ కి సమాచారం అందించగా వారి ఆధ్వర్యంలో కోటగడ్డ గ్రామస్తులతో సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు..

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



జనసముద్రంన్యూస్,నవంబర్ 15:
లక్షెట్టిపేట :
మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బొమ్మిడి అరుణ్ కుమార్ అనే (26) యువకుడు కారు ఢీకొని చనిపోయాడని స్థానిక ఎస్సై సత్తీష్ తెలిపారు. శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రోజు మాదిరిగా ఉదయం 5:00 గంటలకు వాకింగ్ కోసం తన గ్రామానికి చెందిన స్నేహితులు రేగుంట దినాకర్, బొప్పు విష్ణు, రేగుంట మహేష్ లతో కలిసి కొత్తూరు స్టేజి వైపు నడుచుకుంటూ వెళ్తుండగా అరుణ్ ను రేగుంట మహేష్ అనే వ్యక్తిని వెనకాల నుండి జన్నారం వైపు నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా వచ్చి బలంగా ఢీకొట్టగా అరుణ్ కుమార్ తలకు గాయమై, కాలు విరిగి అక్కడికక్కడే చనిపోయాగా మహేష్ కు గాయాలయ్యాయని మృతిని తల్లి బొమ్మిడి మంజులత పిర్యాదు మేరకు డ్రైవర్ మహ్మద్ సలమోద్దీన్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది ఎస్సై సత్తీష్ అన్నారు.
మృతుని నేత్రాలను కుటుంబసభ్యులు ఐ బ్యాంక్ కు డోనేట్ చేయడం జరిగిందని తెలిపారు.

# శివాలయంలో జరిగిన కార్తీక పౌర్ణమి వేడుకలు



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో శివాలయంలో శుక్రవారం కార్తిక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పిల్లలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram